WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
సోమవారం, 03 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 61
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఉగాది నుంచి గద్దర్ అవార్డులు

**ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి**

కళాకారులను, వాగ్గేయకారులను తమ ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తూనే ఉంటుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భక్త రామదాసు జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. గానం అనేది అందరికీ వచ్చే భాగ్యం కాదన్న భట్టి విక్రమార్క మధుర గాయకులుగా ఉన్నందుకు గర్వపడాలని అన్నారు. ఉగాదికి గద్దర్ పేరిట

మిగతా 2 లో..



## బాబ్లీ నుంచి నీటి విడుదల

**సుప్రీం ఆదేశాల మేరకు నీటిని వదిలిన మహారాష్ట్ర**

బాబ్లీ ప్రాజెక్టు నుంచి నీరు విడుదల అయింది. తెలంగాణ నీటి అవసరాల కోసం మహారాష్ట్రలో గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను శనివారం తెరిచారు. మహారాష్ట్ర, తెలంగాణ మధ్య కుదిరిన ఒప్పందం మేరకు 0.6 టీఎంసీల నీటిని మహారాష్ట్ర నుంచి దిగువకు వదిలారు. కేంద్ర జలసంఘం అధికారుల సమక్షంలో శనివారం మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో బాబ్లీ ప్రాజెక్టు

మిగతా 2 లో..

# ఘటన పాపం బీఆర్ఎస్‌దే

## గత పాలకుల వల్లే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కారణం

## దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులపై సవతి తల్లి ప్రేమ



- సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు
- టన్నెల్ పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- సహాయక చర్యలను సీఎంకు వివరించిన అధికారులు
- అన్నివిభాగాల సమన్వయంతో పని చేయాలని సూచన

ఎస్ఎల్‌బీసీ పాపం బీఆర్ఎస్ ప్రభుత్వానిదే, కేసీఆర్ దేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణలో ప్రాజెక్టులు పూర్తి చేసిన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు.. దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులపై సవతి తల్లి ప్రేమ చూపించారని వనపర్తిలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఆరోపించారు. పదేళ్లలో ఎస్ఎల్‌బీసీ మిగతా పనులు పూర్తి చేయని పాపం కేసీఆర్ దే అని, 8 మంది టన్నెల్ లోపల చిక్కుకుపోవడానికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం రాయలసీమకు తీసుకుపోతుంటే చూస్తూ కూర్చున్నారని విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటనను ముగించుకొని నాగర్ కర్నూలు జిల్లాకు వచ్చారు. అమ్రాబాద్ మండలంలోని దోమలపెంట సమీపంలో ఎస్ ఎల్ బి సి టన్నెల్ వద్దకు ఆదివారం సాయంత్రం చేరుకున్నారు. ఫిబ్రవరి 22 నుంచి 8 మంది లోపల చిక్కుకున్న ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల 14వ కిలోమీటర్ వరకు వెళ్లి మరీ మంత్రులతో కలిసి పరిశీలించారు. రెస్క్యూ టీమ్ సిబ్బంది, అధికారులతో మాట్లాడి టన్నెల్ వద్ద

మిగతా 2 లో..

# పాలమూరు రుణం తీర్చుకుంటా..

## పాలమూరు బిడ్డ సీఎం అయితే ఓర్వ లేకపోతున్నారు

- నేను రాజకీయాల్లో రాణించడంలో వనపర్తి పాత్ర కీలకం
- వనపర్తి నాకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చింది
- కేసీఆర్ హయాంలో డ్వాక్రా సంఘాలు నిర్వీర్యం
- మహిళలపై పేరు మీద ఇందిరమ్మ ఇళ్లు
- వనపర్తి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే కొంతమంది ఓర్వలేకపోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి బహిరంగ సభలో పాల్గొన్న సీఎం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు, ప్రతిపక్షాలపై కూడా విమర్శలు చేశారు. తాను రాజకీయాల్లో

మిగతా 2 లో..



## రెండున్నరేళ్లలో మామునూరు

# ఎయిర్ పోర్టు పూర్తి

- రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ చేసి ఇవ్వండి
- త్వరలో భద్రాద్రి ఎయిర్‌పోర్టుపైనా కేంద్రం నిర్ణయం
- మోదీ ప్రభుత్వంలో చిన్నచిన్న నగరాల్లోనూ విమానాశ్రయాలు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం



త్వరలో భద్రాద్రి ఎయిర్‌పోర్టుపై కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టుకు తన హయాంలో క్లియరెన్స్ రావడంపై హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని కవాడిగూడలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఎయిర్ పోర్టు కోసం తెలంగాణ ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేస్తే పనులు వేగవంతం చేస్తామని

మిగతా 3 లో..

## నేడు ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

తెలంగాణలో ఇటీవలె ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఎప్పటిలాగే ఈసారి కూడా ఎన్నికలను బ్యాలెట్ పేపర్ విధానంలో నిర్వహించిన విషయం తెలిసిందే. తెలంగాణలో రెండు టీచర్స్, ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి ఎన్నిక నిర్వహించారు. ఈ ఓట్ల లెక్కింపు మార్చి3న ప్రారంభం కానుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల ఫలితం వెలువడటానికి రెండు నుంచి మూడు రోజుల సమయం పట్టనుండగా.. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో ఫలితం సాయంత్రానికి వెలువడే అవకాశం ఉంది. సాధారణ ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థి విజయం


మిగతా 3 లో..



## కేబీఆర్ పార్క్ చుట్టూ నిర్మాణ కార్యకలాపాలను

# నిలువరించండి

**హైకోర్టులో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి కేసు**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సొంత పార్టీలో మొన్నటి వరకు అణిగిమణిగి ఉన్న నేతలు ఒక్కసారిగా తమ గొంతు విప్పుతున్నారు. అంతేకాదు రేవంత్ రెడ్డి తీరుపై బహిరంగంగానే విమర్శలు ఎక్కుపెడుతున్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీకే చెందిన అల్లు అర్జున్ మామ చంద్ర శేఖర్ రెడ్డి.. రేవంత్ రెడ్డికి బిగ్ షాక్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి కలల

మిగతా 3 లో..

# వీహెచ్ ఇంట్లో మీటింగ్!

## కాంగ్రెస్ హై కమండ్ సీరియస్

కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ ఇంట్లో మున్నూరు కాపు నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్నూరు కాపు నేతలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే అసంతృప్తి వ్యక్తం చేశారు. వీహెచ్ ఇంట్లో భేటీకి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ కీలక నేతలు హాజరయ్యారు. కులగణన చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతగా సభ పెడదామని విప్ ఆది శ్రీనివాస్ ప్రతిపాదించారు. కుల గణన సరిగ్గా చేయలేదు.. మన సంఖ్యను తగ్గించారు అనే అభిప్రాయాన్ని

మిగతా 3 లో..






# సంపాదకీయం

## సవాలక్ష కొర్రీలతో రైతులు ఆగం

రకరకాల వాగ్దానాలు..రకరకాల పథకాలు...రైతులను ఆదుకునేందుకు మద్దతు ధరలు..ఇలాంటి ప్రకటనలతో ప్రభుత్వాలు ప్రకటనలు గుప్పించి అధికారంలోకి వస్తున్నా..అన్నదాతల విషయంలో ఏ ప్రభుత్వం కూడా ముందుచూపుతో వ్యవహరించడం లేదు. దీనికంతటికి ఈ దేశంలో సమగ్ర వ్యవసాయ విధానం లేదు. ఏ పంటలు పండించాలి..ఏ పంటలు ఎగుమతి చేయాలన్న దానిపై పాలకులకు అవగాహన లేకుండా పోతోంది. రైతుల నుంచి సమాచారం వచ్చినా పట్టించుకోవడం లేదు. ప్రధానంగా మనదేశంలో వరి,గోధుమ, జొన్నలు లాంటి తృణధాన్యాలతో పాటు, వాణిజ్య పంటలకు కూడా అవకాశం ఉంది. మన నేతలు అన్ని పంటలకు అనువుగా ఉన్నాయి. ప్రధానంగా వాణిజ్య పంటలను విపరీతంగా పండించే ఛాన్స్ ఉంది. మిర్చి, పసుపు, పత్తి, అల్లం వెల్లుల్లి లాంటి పంటలను కూడా ఎగుమతులు చేసేలా పండించుకునే వీలుంది. రైతులు చెమటోడ్చి ఈ పంటలను ఏటా పండిస్తూనే ఉన్నారు. అయినా పంటల దిగుబడి రాగానే మద్దతు ధరల పేచీ..ఎగుమతుల విధానంలో పేచీ...ఇలా సవాలక్ష కొర్రీలతోరైతులను ఆగం చేస్తున్నారు. ఇంతెందకు ఇటీవల ఎపిలో మిర్చి పండించిన రైతులకు ప్రభుత్వాలు చుక్కలు చూపుతున్నాయి. తెలంగాణలో మిర్చితో పాటు పత్తి, పసుపు పంటలకు సకాలంలో గిట్టుబాట ధరలు రావడం లేదు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ గురించి కబుర్లు చెబుతున్న సిఎం చంద్రబాబు నాయుడు మిర్చి సేకరణ విషయంలో పూర్తిగా విఫలం అయ్యారు. తెలంగాణలోనూ అదే పరిస్థితి. పండించిన పంటలను కొనుగోలు చేసి, పేదలకు తక్కువ ధరలకు అమ్మడం కూడా ఓ రకంగా ఆదుకోవడమే అవుతుంది. ఎగుమతులను పెంచుకోవడం ద్వారా రైతులకు అండగా నిలవవచ్చు. కానీ అలా జరగడం లేదు. రూపాయికే కిలో బియ్యం ఇస్తున్న ప్రభుత్వం ఈ దండగమారి పథకాన్ని ఎత్తేయడం లేదు. ఉపాధిహామీతో పనికిరాని పనులు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఉచిత పథకాలతో కూలీలు కూడా దొరకడం లేదని సుప్రీం జడ్జి వ్యాఖ్యానించినా మొద్దు నిద్ర వీడడం లేదు. తమ భద్రతకు వేలకోట్లు ఖర్చు చేస్తున్న నాయకులు రైతుల కోసం మాత్రం బిచ్చం వేసినట్లుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో మిర్చి రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో కూడా ఇప్పుడు మిర్చి బాగా పండింది. నిజానికి వ్యవసాయాధారిత పరిశ్రమలను పెట్టి పంటలను కొనుగోలు చేసి, మిర్చి పౌడర్‌ను తక్కువ ధరలకు ప్రజలకు అందించవచ్చు. దీంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. మార్కెట్లో డబ్బు చెలామణి అవుతుంది. ప్రభుత్వం, ప్రైవేట్ రంగంలో ప్రోత్సాహకాలతో పంటలను అమ్మించే ప్రయత్నం చేయవచ్చు. దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పెంచితే విదేశీ మారకం పెరగగలదు. కానీ అలా చేయడం లేదు. ఎపిలో పీకల్లోతు కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను బేషరతుగా ఆదుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టడం, రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూడడం కూడా తప్పే. ఇలాంటి సందర్భంలో ఎలా ఆదుకోవాలన్న ఆలోచన లేకుండాపోతోంది. లక్షల రూపాయలు పెట్టుబడి పెడితేగాని మిర్చి సాగు సాధ్యం కాదు. నారు నాటినప్పటి నుండి పంట చేతికివచ్చేంతవరకు మిర్చి రైతుది దినదిన గండం బతుకే! చీడ, పీడలు, తెగుళ్ల బెడద ప్రతిరోజూ వెంటాడుతున్నది. వీటన్నింటిని అధిగమించి యార్డు దాకా తెచ్చిన సరుకుకు నామమాత్రపు ధర కూడా పలకకపోతే సాగు చేసిన రైతు పరిస్థితి ఏమిటన్న ఆలోచన చేసేదెవరు. ఆదుకోవాలని కోరితే పండిన పంటలో పావు వంతే కొంటామనడం ఏ విధమైన ఊరడంపో అర్థం కాదు. మిగిలిన పంటను ఎవరికి అమ్ముకోవాలన్నది వారే చెబితే బాగుండేది. గత ఏడాది గరిష్టంగా క్వింటాకు 28 వేల రూపాయలు ధర పలికితే, ఇప్పుడు కేవలం 11,781 రూపాయల రేటు ఎలా నిర్ణయించారు. దీనికి ప్రాతిపదిక ఏమిటన్నద ఇపాలకులు వివరించాలి. అది కూడా నెలరోజుల వరకే కొంటామని చెప్పడం మరీ దారుణం. ఈ తరహా విధానాలు మిర్చి రైతాంగానికి పెనుశాపంగా మారాయి. కేంద్ర ప్రభుత్వం మద్దతుగా ప్రకటించిన 11,781 రూపాయలను ప్రామాణికంగా తీసుకుని గత ఏడాది ధరలతో పోలిస్తే ఎకరాకు రెండు లక్షల రూపాయల నష్టం వస్తుందని రైతులు లెక్కలు వేసి చెబుతున్నారు. ఇంత ఘోరంగా పరిస్థితులు ఉంటే, రాష్ట్రంలో ఏ రైతు కూడా కష్టాల్లో లేరని ఉభయ సభల నుద్దేశించి చేసిన ప్రసంగంలో గవర్నర్ చేత రాష్ట్ర ప్రభుత్వం చెప్పించడం మరీ దారుణం! ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం గుర్తించాలి. తక్షణం నాఫెడ్, మార్క్‌ఫెడ్‌లను రంగంలోకి దించి రైతాంగం కోరుతున్నట్లు క్వింటాకు కనీసం 20 వేల రూపాయల చొప్పున చెల్లించి, మొత్తం పంటను కొనుగోలు చేయాలి. అన్ని రకాల షరతులను ఎత్తివేయాలి. దీనికోసం అవసరమైతే కలిసివచ్చే శక్తులను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కావాలి. పాలక కూటమికి రాజకీయంగా ఇబ్బంది అనుకుంటే రైతులను, అన్ని రాజకీయ పార్టీలను సమీకరించి కేంద్రం వద్దకు వెళ్లాలి. ఢిల్లీ పాలకుల మెడలు వంచి మిర్చి రైతులకు న్యాయం జరిగేలా చూడాలి. ఒకసారి రైతు ఈ ధరకు పావు వంతు సరుకును అమ్మిన తరువాత మిగిలిన సరుకుకు ఎంత ధర పలుకుతుందో తెలియంది కాదు. ట్రేడర్లు అంతకన్నా తక్కువకే కొంటారు తప్ప ధరలు పెంచరు. నెలరోజుల గడువు ముగిసిన తరువాత మార్కెట్‌కు వచ్చే సరుకు పరిస్థితి ఏమిటన్న ఆలోచన కూడా చేయరంటే...వీరికి పంటలపై ఎలాంటి అవగాహన ఉందో తెలుసుకోవచ్చు. ఉదయం లేచింది మొదలు మార్కెట్ ఎకానమి సూత్రాలను వల్లించే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు మార్కెట్ ఒడిదుడుకులు, పంటల గురించి అవగాహన లేదనుకోవాలి. లాభాల పంటను, రైతులకు నష్టాల మంటను మిగల్చడం కాక మరోటి కాదు. ఆర్థికంగా రాష్ట్రం అనేక కష్టాలు ఎదుర్కుంటుంటే వర్కింగ్ కేపిటల్‌ను ఏర్పాటు చేసుకోవాలనడం, ఖర్చులో సగభాగాన్ని రాష్ట్రమే భరించాలని కేంద్రం షరతులు పెట్టడం మరింత దుర్మార్గం. ఇంత నిర్దయగా కేంద్రం వ్యవహరించినా, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు పెదవి విప్పడానికి సైతం సిద్ధపడకపోవడం బాధాకరం! తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ తీరు, రైతులను ఆదుకనేలా లేదు. సొంతంగా పంటల కొనుగోలు విధానాలు అవలంబించాలి. గుంటూరు మిర్చి యార్డు నుండి చైనా, శ్రీలంక, బంగ్లాదేశ్, ఇండోనేషియా, థారులాండ్‌లకు మిర్చి ఎగుమతులు అత్యధికంగా జరుగుతాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం నుండి 1.79 లక్షల టన్నుల మిర్చిని చైనా దిగుమతి చేసుకుంది. వీటి విలువ 4,123 కోట్ల రూపాయలు! అయితే, అమెరికాతో అంటకాగే విధానాల్లో భాగంగా చైనాతో పాటు పలు ఇతర దేశాలకు చేసే ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టింది. ఫలితంగా ఎగుమతుల మార్కెట్ భారీ స్థాయిలో క్షీణించి, నిల్వలు పేరుకుపోయాయి. రైతాంగం ఆందోళన నేపథ్యంలో చైనాతో ఆర్డర్లను పునరుద్ధరించడానికి రాష్ట్ర మార్కెటింగ్ అధికారులు ప్రయత్నించినప్పటికీ కేంద్రం నుండి సానుకూల స్పందన రాలేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. సమగ్ర పంటల విధానం అవలంబించాలి. ఎగుమతులు దిగుమతులపై సమీక్షించాలి. అప్పుడే వ్యవసాయరంగం పురోగమించగలదు.

## ఉత్తరాఖండ్‌లో సంభవించిన హిమపాతం

### మంచు గుట్టల్లో నిరంతర రెస్క్యూ

ఉత్తరాఖండ్‌లో మంచు తుఫాన్‌లో చిక్కుకుపోయిన వారిని కాపాడే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. తెల్లవారుజామున భారీగా మంచు కురుస్తున్న సమయంలో అవలాంచ్ కారణంగా దేశంలోని మొట్టమొదటి గ్రామం మాణా సమీపంలోని మంచు కొండల్లో 55 మంది చిక్కుకుపోయారు. వీళ్లంతా బార్డర్ రోడ్స్ ఆర్గనైజేష్ కోసం పనులు చేస్తున్న కార్మికులే. వారిని కాపాడేందుకు %ఖూం%లు, రాడార్లను రంగంలోకి దించారు. అయితే ప్రతికూల వాతావరణం అడ్డంకిగా మారింది.మంచుదిబ్బల్లో చిక్కుకుపోయిన 55 మంది కార్మికుల్లో ఇప్పటి వరకు 50 మందిని కాపాడారు. మిగిలిన ఐదుగురిలో ఒకరు లీవ్‌లో ఉన్నారని అతను క్షేమంగా ఇంటి వద్దే ఉన్నట్టుగా తెలిసింది. దీంతో గల్లంతైన వారి సంఖ్య నాలుగుకి చేరింది. వారికోసం రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. అవలాంచ్ వచ్చిన ప్రాంతంలో భారీగా మంచు చరియలు విరిగిపడుతుండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి ఘటనాస్థలంలో సహాయకచర్యలను పర్యవేక్షిస్తున్నారు. మరో ఐదుగురిని కాపాడేందుకు విశ్వప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇండో టిబెటన్ బార్డర్ పోలీసులు, సైనిక దళాలు రెస్క్యూ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యాయి. మంచులో చిక్కుకుపోయిన కార్మికులను బయటకు తీసుకొచ్చిన వెంటనే వారిని హెలికాప్టర్లలో రిషికేశ్ ఎయిమ్స్ ఆస్పత్రికి తరలిస్తున్నారు. సహాయ చర్యలు జరుగుతున్న తీరును ప్రధాని మోదీ కూడా అడిగి తెలుసుకున్నారు. సీఎం పుష్కర్ సింగ్ ధామితో ఆయన మాట్లాడారు. కార్మికులను కాపాడేందుకు కేంద్రం నుంచి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఘటన పాపం బీఆర్ఎస్‌దే

మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతున్న సహాయక చర్యల తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఎలా జరిగింది, ప్రమాద తీవ్రత వివరాలు అధికారులను అడిగారు. సహాయక చర్యలు జాప్యం కావడానికి తలెత్తిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టన్నెల్ లోపల చిక్కుకున్న 8 మందిని బయటకు తీయడానికి ఎంత టైం పడుతుందని వారిని ఆరా తీశారు.



ఇలా ప్రమాదాలు జరగకుండా ఏం చేయాలో ఉన్నతాధికారులు దీనిపై ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వాలని సూచించినట్లు సమాచారం. ఆపరేషన్‌లో ఇబ్బందులను సీఎం రేవంత్‌కు రెస్క్యూ టీమ్ వివరించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్న సీఎం రేవంత్‌రెడ్డి తన అభిప్రాయాలు రెస్క్యూటీమ్‌తో పంచుకున్నారు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు కూడా రూపొందించుకోవాలని, ప్రధాని మోదీ కూడా తరచూ సహాయ చర్యలపై ఆరా తీస్తున్నారని, తాను ప్రధానిని కలిసినప్పుడు ఆయన వివరాలు అడిగారని తెలిపారు. ఇంకా ఏదైనా సహాయం కావాలంటే ఉత్తమ్‌ను అడగాలని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ అంశం గురించి చర్చించుకుంటున్నారని అన్నారు. ఆపరేషన్‌కు సంబంధించి ప్రతి అంశాన్ని డాక్యుమెంట్‌గా మార్చాలని తెలిపారు. సమయం వృథా కాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని సీఎంకు అధికారులు తెలిపారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. ప్రమాదాలు జరిగినప్పుడు రాజకీయాలు చేయడం కాదని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని రేవంత్ రెడ్డి తెలిపారు. విపత్తు టైంలో జాతీయ స్థాయిలో నిపుణులైన 11 కేంద్ర సంస్థలు, ప్రైవేటు ఏజెన్సీలు తొమ్మిది రోజులుగా సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నాయని గుర్తు చేశారు. గల్లంతైన 8 మంది ఆచూకీ ఇప్పటి వరకూ తెలియలేదని, ఈ ఆపరేషన్ కొలిక్కి రావడానికి మరో రెండు, మూడ్రోజుల టైం పడుతుందని అధికారుల సమీక్షలో తేలిందని అన్నారు. కన్వేయర్ బెల్ట్ పాడవటం వల్ల సిల్టు తొలగించేందుకు ఆటంకం ఏర్పడిందని, సోమవారం సాయంత్రానికి కన్వేయర్ బెల్ట్ అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారని తెలిపారు. మట్టి తీసిన తరువాత మిషన్ తొలగించి, గల్లంతైన వారిని గుర్తించాల్సి ఉంటుందని అన్నారు. ఇలాంటి ప్రమాదంపై రాజకీయం చేయడం తగదని, సొరంగంలో గల్లంతైన కుటుంబాలకు అన్ని పార్టీలు అండగా ఉండాలని సూచించారు. మనో ధైర్యం కోల్పోలేదని, మరింత పట్టుదలతో ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందని వివరించారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, టన్నెల్ పనుల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగకూడదనే ఉద్దేశంతో మనుషులు మిషిన్లతో పాటు అవసరం అయితే రోబోలను ఉపయోగించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఎస్ ఎల్ బి సి టన్నెల్ పరిశీలించిన సమయంలో ఆయన వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ ఎంపీలు, జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే తమ ప్రభుత్వం వేగంగా స్పందించిందని రేవంత్ రెడ్డి చెప్పారు. సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇక్కడే ఉండి ఎప్పటికప్పుడు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. భారత సైన్యంలో పనిచేసిన అనుభవంతో ఉత్తమ్ సహాయక చర్యలను సమర్థవంతంగా చూసుకుంటున్నారని.. మరో ఇద్దరు మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు కూడా సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని.. తాను కూడా ఇక్కడికి రాకున్నా%ళా% ఎక్కడ ఉన్నా అనుక్షణం ఇక్కడి పరిస్థితులను మానిటర్ చేస్తున్నానని తెలిపారు. అయితే తానేదో ఇక్కడికి రాలేదని, ప్రమాదాన్ని గాలికి వదిలేశానని విపక్షాలు ఆరోపించడం సబబు కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ఆరోపణలను ప్రస్తావించిన రేవంత్.. ఎస్ఎల్బీసీ ప్రమాదం జరిగిన తర్వాత హరీశ్ రావు ఎక్కడికెళ్లారని ప్రశ్నించారు. ప్రమాదం జరిగిన తర్వాత హరీశ్ రావు దుబాయి వెళ్లలేదా? అని ప్రశ్నించారు. దుబాయిలోని అబుదాబీలో హరీశ్ రావు రెండు రోజుల పాటు నిండా దావత్ లు చేసుకున్నారని ఆయన తెలిపారు. దుబాయి వెళ్లలేదని హరీశ్ రావును చెప్పమనండి అంటూ ఆయన నిలదీశారు. హరీశ్ రావు ఈ విషయంలో నిజం లేదంటే.. తానే ఆ వివరాలను బయటపెడతానని కూడా రేవంత్ అన్నారు. హరీశ్ రావు పాస్ పోర్టు తీసినా%ళా%ఎయిర్ పోర్టు రికార్డులను పరిశీలించినా అన్ని వివరాలు ఇట్టే బయటకు వస్తాయని రేవంత్ అన్నారు.అయినా తానేదో ఇక్కడికి రాలేదని చెబుతున్న హరీశ్ రావు%ళా%ప్రమాదం జరిగిన తర్వాత వారం పాటు ఇక్కడికి ఎందుకు రాలేదని రేవంత్ ప్రశ్నించారు. తాను వస్తే సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందని హరీశ్ రావు చెబుతున్నారన్న రేవంత్%ళా% మరి సీఎం స్థాయిలో ఉన్న తాను ఇక్కడికి వస్తే సహాయక చర్యలకు ఆటంకం కలగదా? అని కూడా రేవంత్ ప్రశ్నించారు. విపక్షాలుగా తాము ఏం మాట్లాడినా చెల్లుతుందన్న రీతిలో హరీశ్ రావు మాట్లాడటం తగదన్నారు. తానేదో హరీశ్ రావు బండారం బయటపెట్టాలని అనుకోవడం లేదని%ళా% హరీశ్ రావు ఆరోపణలు చేస్తేనే%ళా% వాస్తవాలు ఏమిటన్న విషయాన్ని తాను చెబుతున్నానని కూడా రేవంత్ వ్యాఖ్యానించారు. మొత్తంగా హరీశ్ రావు దుబాయిలో పార్టీలు జరుపుకుంటూ ఎంజాయ్ చేశారన్న రేవంత్ వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరమైన చర్చకు తెర తీశాయి.

## బాబ్లీ నుంచి నీటి విడుదల

మొదటిపేజీ తరువాయి..

గేట్లను తెరిచి 0.6 టీఎంసీల మేర నీటిని దిగువకు వదిలారు. ప్రాజెక్టు 14 గేట్లను తెరిచి అధికారుల సమక్షంలో తెలంగాణ కోటాకు రావలసిన నీటిని వదిలారు. ఆ జలాలు ఆదివారం నాటికి శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు చేరుకుంటాయి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మహారాష్ట్ర ఈ నీటిని విడుదల చేస్తోంది. రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు కేంద్ర జలసంఘం ఈ నీటిపంపిణీని పర్యవేక్షిస్తుంది. ప్రతి ఏటా గోదావరి పరివాహక ప్రాంతంలోని తాగునీటి అవసరాల కోసం మార్చి 1న 0.6 టీఎంసీల నీటిని విడుదల చేస్తారు. ఆ తర్వాత బాబ్లీ గేట్లను మూసేస్తారు. ఆ తర్వాత జూలై 1 వతేదిన గేట్లను తెరిచి అక్టోబర్ 29 వరకూ అలాగే ఉంచుతారు. బాబ్లీ వివాదం ఇప్పటిది కాదు. 2005లో నాందేడ్ జిల్లాలో ఈ బ్యారేజ్ ను కడుతున్నప్పుడే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. ఆ ప్రాజెక్టు శ్రీరాం సాగర్ బ్యాక్ వాటర్ పరిధిలోకి వస్తుందని, బ్యాక్ వాటర్ కు అడ్డుగా బారేజ్ గేట్లను ఏర్పాటు చేస్తే.. ప్రాజెక్టు సామర్థ్యం తగ్గుతుందని ఏపీ వాదించింది. తమ వాటా నీటిని సమర్థంగా వాడుకోవడానికే బ్యారేజ్ కట్టుకున్నామని ఏపీకి రావలసిన నీటిని గేట్ల ద్వారా వదులుతామని మహారాష్ట్ర చెప్పింది. ఈ వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. విచారణ జరుగుతుండగానే రాజకీయ ఆందోళనలు కూడా జరిగాయి. 2010లో అప్పటి మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు సహా తెలుగుదేశం నేతలు బాబ్లీ ప్రాజెక్టు వద్దకు ఆందోళనకు వెళ్లడం చాలా మంది సీనియర్ నేతలు అరెస్ట్ కావడం జరిగింది. ఆ తర్వాత ఈ వివాదంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చి వేసవిలో తెలంగాణ తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేయాలని ఆదేశించింది. దాని ప్రకారమే ఇప్పుడు మహారాష్ట్ర నుంచి నీటిని విడుదల చేశారు. ఈ జలాలు నిర్మల్ జిల్లా మీదుగా శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు చేరుతాయి.

## ఉగాది నుంచి గద్దర్ అవార్డులు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం సినీ కళాకారులకు ఇవ్వాలని సంకల్పించిదని ఆయన తెలిపారు. అనంతరం తెలంగాణ సంగీత నాటక అకాడమీ వారు మల్లు భట్టివిక్రమార్కతో సహా మంత్రులను సన్మానించారు. ఫిలిం అవార్డులతో పాటు సంగీత నాటక అకాడమీలో ఉన్నటువంటి వారందరినీ ప్రోత్సహించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నాటక పోటీలను పెట్టి వారికి కూడా అవార్డులను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ భగవంతుడు మీకు ప్రసాదించినటువంటి ఈ గొప్పకళను ప్రజలకు అందిస్తూ మీరు ప్రముఖంగా వెలుగొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

# పాలమూరు రుణం తీర్చుకుంటా..



మొదటిపేజీ తరువాయి..

రాణించడంలో వనపర్తి పాత్ర ఎంతో ఉందని, వనపర్తి తనకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “వనపర్తి ప్రాంతంలో ఎన్నటికి తెగిపోని బంధం నాది. వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఐదేళ్ల క్రితం వనపర్తి లో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు. వనపర్తి లో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయి. వనపర్తిలో నేను నేర్చుకున్న రాజకీయ చైతన్యం తోనే తెలంగాణ ముఖ్యమంత్రి గా మీ ముందు నిలబడ్డ” అని రేవంత్ వెల్లడించారు. 25



లక్షల 50 వేల రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని సీఎం రేవంత్ ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని విమర్శిచారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే 7625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్ల కు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నామని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, మహిళలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, యాభై లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్, యాభై లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్, బీజేపీ వాళ్ల కు ఆడబిడ్డ లు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే 50 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం చేశారని, అందుకోసం ఆర్టీసీకి ప్రభుత్వం రూ.4500 కోట్ల చెల్లించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, సున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదని అన్నారు. వనపర్తి సాక్షి గా ఈ రోజు రూ.1000 కోట్ల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని, అయినా కూడా స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత తనదే అని సీఎం రేవంత్ ప్రకటించారు. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా..? అని ప్రశ్నించారు. అదానీ, అంబానీ లే కాదు స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామని, 1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీ కి అద్దెకు ఇచ్చేలా చేశామని, ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు బట్టలు కుట్టే పనిని స్వయం సహాయక మహిళలకు కల్పించామని సీఎం గుర్తు చేశారు.రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మహిళల పేరుతో ఇస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులు క్రియాశీలకంగా పనిచేశారని, 10 ఏళ్లలో కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం లో మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చామని, ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి అని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పుకొచ్చారు. 22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించినట్లు వెల్లడించారు.కేసీఆర్ పదేళ్ల పాటు ఫామ్ హౌస్‌లో పడుకొని ప్రజల గురించి ఆలోచించలేదని సీఎం రేవంత్ విమర్శించారు. పదేళ్లలో ప్రాజెక్టులు కడితే పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారని, వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచించారా? పదేళ్లలో పాలమూరు ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు? బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదు..? ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయింది..? అని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ పదేళ్ల పాటు పడావు పెట్టడంతో కుప్పకూలిపోయిందని, ఈ పాపం కేసీఆర్‌ది కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. ఆంధ్రావాళ్లు రాయలసీమకు నీళ్లు తరలించుకుపోతుంటే గుడ్లప్పగించుకుంటు కేసీఆర్ చూడలేదా? ప్రగతి భవన్ కు జగన్ ను పిలిచి పంచభక్ష పరమాన్నం పెట్టి రాయలసీమ ఎత్తిపోతలకు పునాది రాయి వేసింది కేసీఆర్ కాదా? రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమ రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా? మహబూబ్ నగర్ ప్రజలు నిన్ను గుండెల్లో పెట్టుకొని ఎంపీ గా గెలిపించుకుంటే కేసీఆర్ ఏం చేశావు? అని మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శల వర్షం కురిపించారు సీఎం రేవంత్. పాలమూరు రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యానని సీఎం రేవంత్ అన్నారు. పాలమూరును పడాగ పెట్టింది కేసీఆరే.. నమ్మినందుకు నట్టేట ముంచాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది కాకముందే మమ్మల్ని దిగిపొమని బీఆర్ఎస్ సన్నాసులు అంటున్నారు. పదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించి బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారని విమర్శించారు. పాలమూరు బిడ్డలకు పరిపాలించే శక్తి లేదా? అని ప్రశ్నించారు. పాలమూరు వాళ్లది అమాయకత్వం కాదు మంచితనం.. తిక్క రేగితే డొక్క చీల్చి డోలు కడతం జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కేసీఆర్ చెప్పే హరికథలు, పిట్టకథలు నడవు, తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదినది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి, నానా కష్టాలు పడి వరంగల్ కు ఎయిర్ పోర్టు తీసుకువస్తే కిషన్ రెడ్డి నేనే తీసుకువచ్చానని చెపుతున్నాడు అని సీఎం అన్నారు.మెట్రో విస్తరణ అనుమతులు, మూసీ నది ప్రక్షాళనకు నిధులు, రీజనల్ రింగ్ రోడ్డు కు అనుమతులు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి నీటి కేటాయింపులు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. 12 ఏళ్ల మోదీ పాలనలో 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి, మోదీ తెలంగాణలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడో కిషన్ రెడ్డి లెక్కపెట్టి చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణలో మోదీ రెండు బోడి ఉద్యోగాలు ఇచ్చాడు, కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు మంత్రి పదవులు ఇచ్చారని ఎద్దేవా చేశారు. సికింద్రాబాద్ లో వరదలు వచ్చి కొట్టుకుపోతే కేంద్రం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదని సీఎం అన్నారు. కిషన్ రెడ్డి కడుపు నిండా అసూయ, కుళ్ళు పెట్టుకుని కాళ్లలో కట్టెలు పెడుతున్నాడు, హైదరాబాద్ కు కేంద్ర మంత్రి వచ్చి సమీక్ష చేస్తే కిషన్ రెడ్డి ఎందుకు హాజరుకాలేదు? ఢిల్లీ నుంచి కేంద్ర మంత్రి వస్తే గల్లీలో ఉన్న నువ్వు ఎందుకు సమీక్షకు రావు? కిషన్ రెడ్డి దుర్బుద్ధి తెలంగాణ ప్రజలకు తెలుసు అని సీఎం రేవంత్ విమర్శించారు.రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టులు, నిధులపైన అన్ని పార్టీల ఎంపీలతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహిస్తారని, అందరం కలిసి కేంద్రం దగ్గరకు వెళ్లి రాష్ట్రానికి కావాల్సిన నిధులు అడుగుదామని సీఎం రేవంత్ కోరారు. నిర్మలా సీతారామన్ తమిళనాడుకు మెట్రో తీసుకువెళ్లారు, కేంద్ర మంత్రి శోభా బెంగళూరు కి మెట్రో తీసుకెళ్లారు, సొంత రాష్ట్రం తెలంగాణ కు కిషన్ రెడ్డి ఎందుకు మెట్రో తీసుకురాడం లేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళన చేస్తే కేంద్రం వేల కోట్ల నిధులు ఇస్తోంది, మూసీ ప్రక్షాళన కు ఎందుకు కిషన్ రెడ్డి నిధులు తీసుకురావడం లేదు? కిషన్ రెడ్డి ఎందుకు పాములా బుస కొడుతున్నవు..ఎందుకు పగ పడుతున్నవు? తెలంగాణ కు ఏదో ఒకటి చేయాలని మోదీ సానుభూతి తో ఉన్నాడు.. కిషన్ రెడ్డి పగతో ఉన్నాడు.. సైంధవుడిలా అడ్డుపడుతున్నాడని సీఎం విమర్శించారు. తన మిత్రుడు కేసీఆర్‌కు అధికారం పోయిందని కిషన్ రెడ్డి బాధపడుతున్నాడని అన్నారు.

## రెండున్నరేళ్లలో మామునూరు ఎయిర్ పోర్టు పూర్తి

మొదటిపేజీ తరువాయి..

రామ్మోహన్‌నాయుడు అన్నారు. రెండున్నరేళ్లలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు. భద్రాద్రి విమానాశ్రయానికి సంబంధించి కొత్త స్థలం ఫీజిబులిటీని పరిశీలించి కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ గతంలో ఆసియాలోనే అతిపెద్దదిగా ఉండేది. 1981వరకు ఏదో రూపంలో అక్కడ కార్యకలాపాలు జరిగాయి. కానీ హైదరాబాద్ అభివృద్ధి చెందడం, అక్కడ విమానాశ్రయాలు నిర్మించుకున్నాం. ఇప్పుడు వరంగల్ లో అక్కడ పూర్తి స్థాయి ఎయిర్ పోర్టు నిర్మాణం చేపట్టేందుకు అడుగులు పడుతున్నందుకు తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. తాను కేంద్ర మంత్రి అయిన సమయంలో ఏపీ సీఎం చంద్రబాబు తనకు ఒకటే మాట చెప్పారని.. ఏపీతో పాటు తెలంగాణకు.. దేశం మొత్తానికి ప్రతినిధిగా ఎయిర్ పోర్టుల అభివృద్ధిపై చర్యలు తీసుకోవాలని సలహా ఇచ్చారని రామ్మోహన్ నాయుడు గుర్తు చేసుకున్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వంలో చిన్న చిన్న నగరాల్లోనూ విమానాశ్రయాలు ఏర్పాటు చేశాం. కానీ వరంగల్ సిటీలో ఎయిర్‌పోర్టు విషయంలో ముందడుగు పడలేదు. ఎన్డీయే గత పదేళ్ల పాలనలో ఎయిర్‌పోర్టుల సంఖ్య 79 నుంచి 150కి పెరిగిందని తెలిపారు. అదేవిధంగా తెలంగాణలోనూ ఎయిర్‌పోర్టులు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని కిషన్ రెడ్డి సూచించినట్లు తెలిపారు. వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు క్లియరెన్స్ పై కొన్ని సమస్యలు వచ్చాయని తెలిపారు. ఎయిర్‌పోర్టుకు 2800 మీటర్ల రన్‌వే అవసరం కాగా, 280 ఎకరాలు అదనంగా భూసేకరణ అవసరమని ప్రతిపాదనలు వచ్చాయన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం నుంచి సహకారం లేనందువల్లే వరంగల్ ఎయిర్ పోర్టు ఆలస్యమైంది. ప్రస్తుత ప్రభుత్వం త్వరగా భూసేకరణ పూర్తి చేస్తేనే మామునూరు ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం అవుతాయి. భూసేకరణ పూర్తయిన రెండున్నరేళ్లలో ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తి చేస్తామని రామ్మోహన్ నాయుడు ప్రకటించారు.

## భారతీయ రైల్వేలు మరియు వన్యప్రాణులు: ఒక సంక్లిష్ట సంబంధం

హైదరాబాద్(సాక్ష్యం): వన్యప్రాణులు మా గ్రహానికి హృదయ స్పందన వంటివి. ఇవి పర్యావరణ సమతుల్యతను నిర్ధారించడంతో పాటు, మన ప్రపంచాన్ని అనేక రకాలుగా సమృద్ధిగా మార్చుతాయి.

వన్యప్రాణుల ప్రాముఖ్యతను గౌరవించే ఉద్దేశ్యంతో, ఐక్యరాజ్యసమితి 2013లో మార్చి 3ని "ప్రపంచ వన్యప్రాణి దినోత్సవంగా" ప్రకటించింది. ఇది 1973లో CITES ఒప్పందం కుదిరిన రోజును గుర్తు చేసుకునేలా రూపొందించబడింది. ఈ వార్షిక ఉత్సవం అంతరించిపోతున్న జాతులను రక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఒక పిలుపుగా పనిచేస్తుంది.

వన్యప్రాణుల పరిరక్షణ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ, వాటిపై ముప్పులు నిరంతరం పెరుగుతున్నాయి. భారతీయ రైల్వేలు 67,000 కి.మీ.కి పైగా ట్రాక్ పొడవుతో దేశీయ అనుసంధానానికి మూలసంభంధంగా పనిచేస్తున్నాయి. అయితే, ఇవి అనుకోకుండా వన్యప్రాణులకు అనేక సమస్యలను కలిగిస్తున్నాయి. ఉదాహరణకు, జీవావరణ విభజన, అక్రమ రవాణా, అనధికార వాణిజ్యం మొదలైనవీ పెరుగుతున్నాయి. ఈ వ్యాసం భారతీయ రైల్వేలతో వన్యప్రాణుల సంబంధాన్ని విశ్లేషించి, ప్రత్యేకంగా అక్రమ రవాణా మరియు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (RPF) చేపడుతున్న నియంత్రణ చర్యలపై దృష్టి సారించబడింది.

A. రైల్వేలు వన్యప్రాణులపై చూపే ప్రభావం

1. రైళ్ల తోపుదెబ్బల ప్రభావం

వన్యప్రాణులపై రైళ్ల ఢీకొనడం తీవ్రమైన ముప్పుగా మారింది, ముఖ్యంగా వలస మార్గాలు లేదా పర్యావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలను రైలు మార్గాలు దాటినప్పుడు. ఏనుగులు, పులులు లాంటి జంతువులు, గుబురు అడవులు, సన్నని పట్టాలు, రాత్రి సమయంలో ప్రయాణం మొదలైన కారణాలతో రైళ్లను తప్పించుకోలేక పోతాయి. ఫలితంగా ట్రాక్ మీద ప్రమాదాలు మరియు అనవసర మరణాలు సంభవిస్తున్నాయి. భారతదేశంలో అనేక నివేదికలు రైలు మార్గాలు వన్యప్రాణుల వలస మార్గాలను దాటి వెళ్లడంవల్ల ఏర్పడే



ప్రమాదాలను హైలైట్ చేశాయి.

2. జీవావరణ విభజన మరియు నివాసాల కోల్పోవడం

రైలు మార్గాలు అడవులు, వాగులు, గడ్డి భూములను విభజించి, జంతువుల సహజ నివాసాన్ని పరిమితం చేస్తాయి. ఇది వాటి ఆహారం పొందే మార్గాన్ని తగ్గించి, మృగదాహం పెరగడానికి దారి తీస్తుంది. పులులు, ఏనుగులు, చిరుతపులులు వంటి జాతులు ఎక్కువగా ప్రభావితమవుతాయి, ఎందుకంటే వీటి సంచార ప్రదేశాలు విభజన చెందుతాయి, ఇది జన్యుపరమైన వెనుకబాటుతనాన్ని పెంచుతుంది.

3. శబ్ద, కాంతి కాలుష్యం

రైలు వ్యవస్థ నుండి వచ్చే శబ్దం, కృత్రిమ కాంతులు వన్యప్రాణుల ప్రవర్తనను ప్రభావితం చేస్తాయి. పెద్ద శబ్దాలు, కంపనలు జంతువుల సహజ సంబంధాలను, ఆహార అన్వేషణ, సంకేతాలు పంపే విధానాన్ని దెబ్బతీస్తాయి. రాత్రి జీవులు, ప్రత్యేకంగా గద్దలు, చీమల పాము, గబ్బిలాలు మొదలైనవి రైళ్ల కాంతుల వల్ల తీవ్ర ప్రభావితమవుతాయి.

4. భారతీయ రైల్వే ద్వారా వన్యప్రాణుల అక్రమ రవాణా

భారతీయ రైల్వే విస్తృతమైన నెట్‌వర్క్‌ను కలిగి ఉండటం వల్ల అది అక్రమ వన్యప్రాణి రవాణాకు ముఖ్యమైన మార్గంగా మారింది. అక్రమ రవాణాదారులు దీనిని ఉపయోగించి, అరుదైన పక్షులు, జంతువుల తొక్కలు, ఏనుగు దంతాలు, ఇతర నిషేధిత ఉత్పత్తులను తరలిస్తున్నారు. తగినంత పర్యవేక్షణ లేకపోవడం, భారీ రవాణా వ్యవస్థ, సరైన తనిఖీల కొరత రైల్వే మార్గాలను అక్రమ రవాణాకు అనువుగా మారుస్తోంది.

4.1 అక్రమ రవాణా పద్ధతులు

* లగేజీలలో దాచి తరలింపు: అక్రమ రవాణాదారులు జంతువులు లేదా వాటి భాగాలను బ్యాగుల్లో దాచిపెట్టి తరలిస్తారు.
* పార్శిల్ మరియు సరుకు మార్గం ద్వారా: వన్యప్రాణులు మరియు వాటి ఉత్పత్తులు పార్శిల్ లేదా సరుకు వస్తువులుగా పంపబడతాయి.
* అక్రమ లావాదేవీలు: కొన్నిసార్లు రైల్వే అధికారులకు లంచాలు ఇచ్చి అక్రమ రవాణా కొనసాగించబడుతోంది.

4.2 సాధారణంగా అక్రమ రవాణా చేయబడే జాతులు

* అరుదైన పక్షులు: టోటాలు, మైనాలు మొదలైనవి పెంపుడు జంతువులుగా విక్రయించేందుకు తరలించబడతాయి.
* సర్పాలు, బల్లులు, తాబేళ్లు: చర్మం కోసం, పెంపుడు జంతువులుగా, లేదా సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించేందుకు అక్రమంగా తరలించబడతాయి.
* పులులు, చిరుతపులులు: తళ్లు, ఎముకల కోసం అక్రమ రవాణా చేయబడతాయి.
* సముద్ర జీవులు: సముద్రగుల్లాలు, నక్షత్ర మత్స్యాలు, ఇతర సముద్ర జీవులు సాంప్రదాయ వైద్యంలో లేదా స్మరణీయ వస్తువులుగా తరలించబడతాయి.

B. వన్యప్రాణుల రక్షణ కోసం రైల్వేలు తీసుకుంటున్న చర్యలు

భారతీయ రైల్వేలు వన్యప్రాణులను రక్షించడానికి అనేక చర్యలు తీసుకున్నాయి. ఉదాహరణకు:

* రాజాజీ నేషనల్ పార్క్, అసోంలో ఏనుగుల మార్గాల వద్ద వన్యప్రాణి అండర్‌పాస్‌లు ఏర్పాటు చేయడం.
* ఉత్తర బెంగాల్, ఒడిశాలలో వేగ పరిమితిని అమలు చేయడం.
* బండిపూర్ నేషనల్ పార్క్‌లో థర్మల్ కెమెరాలను అమర్చడం.
* రైల్వే మార్గాల వద్ద అటవీ అభివృద్ధి చేపట్టడం.

C. RPF తీసుకుంటున్న చర్యలు

1. ఆపరేషన్ WILEP (Wildlife Protection Initiative): RPF ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి అక్రమ వన్యప్రాణి రవాణాను అరికట్టడానికి అనేక తనిఖీలు నిర్వహిస్తోంది.
2. సాంకేతిక పర్యవేక్షణ: CCTV, ఎక్స్-రే స్కానర్లు, స్నిఫర్ డాగ్స్ వాడడం.
3. ఇతర సంస్థలతో సహకారం:వన్యప్రాణి నేర నియంత్రణ బ్యూరో, అటవీ శాఖ, స్థానిక పోలీసులతో కలసి పని చేయడం.

D. సవాళ్లు & పరిష్కార మార్గాలు

* సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం AI ఆధారిత పద్ధతులను వినియోగించాలి.
* రైల్వే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.
* పరిపాలనా విభాగాల మధ్య సమన్వయం మెరుగుపరచాలి.

ఈ చర్యల ద్వారా భారతదేశంలోని వన్యప్రాణి రక్షణను మరింత బలోపేతం చేయవచ్చు. ఆర్థికాభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను కలిగించడం కీలకం.

## మయావతి సంచలన నిర్ణయం

### ఆకాశ్ ఆనంద్‌ను పార్టీ పదవుల నుంచి తొలగింపు

బహుజన సమాజ్ పార్టీ చీఫ్ మయావతి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన మేనల్లుడు, బీఎస్పీ జాతీయ సమన్వయకర్త అయిన ఆకాశ్ ఆనంద్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించారు. గతంలో ఇదే ఆకాశ్ ఆనంద్‌ను తన రాజకీయ వారసుడిగా మాయావతి ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ, తాజాగా ఆమె తీసుకున్న నిర్ణయం ఆ పార్టీతో పాటు దేశ రాజకీయాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. ఆదివారం లక్నోలో జరిగిన అఖిల భారత పార్టీ సమావేశంలో బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి మాట్లాడుతూ.. తాను బతికి ఉన్నంత వరకు పార్టీలో తన వారసుడు ఎవరూ ఉండరని ప్రకటించారు. అలాగే తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను బీఎస్పీ జాతీయ సమన్వయకర్త పదవి నుంచి తప్పిస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ రాజ్యసభ ఎంపీ, ఆకాష్ ఆనంద్ మామ అయిన అశోక్ సిద్ధార్థ్‌ను పార్టీ నుంచి బహిష్కరించిన కొద్ది రోజులకే ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆకాష్ ఆనంద్ రాజకీయ జీవితాన్ని అతని మామ ప్రభావితం చేశారని, అతను ఇప్పటికీ తన కుమార్తె, ఆకాష్ ఆనంద్ భార్య ప్రగ్య ద్వారా అతనిపై ప్రభావం చూపుతున్నాడని ఆమె పేర్కొన్నారు. ఆకాశ్ ఆనంద్‌ను తొలగించి ఆ




స్థానంలో.. రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్‌ను బీఎస్పీ జాతీయ సమన్వయకర్తగా తిరిగి నియమించారు, ఆయన 2019 వరకు ఆ పదవిలో కొనసాగిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు మాయావతి తమ్ముడు ఆనంద్ కుమార్ కూడా పార్టీ జాతీయ సమన్వయకర్తగా నియమితులయ్యారు. ఈ నిర్ణయాన్ని కూడా మాయావతి ప్రకటించారు.ఆకాష్ ఆనంద్‌ను తన బాధ్యతల నుండి తొలగించడం ఇది రెండోసారి. మొదటి సారి గత ఏడాది మేలో, లోక్‌సభ ఎన్నికల సమయంలో తొలగిస్తే, ఇప్పుడు మరోసారి తప్పించారు. మాయావతి మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్ బహుజన సమాజం అభివృద్ధి, రాష్ట్ర పురోగతికే కాకుండా మొత్తం దేశ పురోగతికి అవసరమని మాయావతి నొక్కిచెప్పారు. బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతి వేడుకల ప్రణాళికలను కూడా ఆమె వివరించారు. కాన్షీరామ్ సూత్రాల గురించి మాట్లాడుతూ, కుటుంబ సభ్యులు పార్టీలో పనిచేయడాన్ని ఆయన ఎప్పుడూ వ్యతిరేకించలేదని, పార్టీకి లేదా ఉద్యమానికి హాని కలిగించడానికి వారిలో ఎవరైనా తన పేరును దుర్వినియోగం చేస్తే, వారిని వెంటనే తొలగిస్తానని ఆయన స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు.అశోక్ సిద్ధార్థ్ పార్టీలోనే విభజనకు కారణమయ్యారని, బీఎస్పీ సంస్థాగత బలాన్ని బలహీనపరిచే వర్గాలను సృష్టించారని మాయావతి ఆరోపించారు. ఇక ఆకాష్ ఆనంద్ పై అతని మామ ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, అతని తొలగింపు తప్పనిసరి చర్య అని ఆమె వివరించింది. పార్టీ నాయకత్వాన్ని స్థిరీకరించడానికి, బీఎస్పీ జాతీయ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న ఆనంద్ కుమార్ ఇప్పుడు జాతీయ సమన్వయకర్త పాత్రను కూడా చేపడతారని మాయావతి ప్రకటించారు. అదనంగా, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడానికి రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్‌ను జాతీయ సమన్వయకర్తగా నియమించారు. పార్టీ వ్యవహారాలను నిర్వహించడంలో ఆనంద్ కుమార్ సామర్థ్యంపై మాయావతి విశ్వాసం వ్యక్తం చేశారు, ఆయన తనను ఎప్పుడూ నిరాశపరచలేదని, బీఎస్పీ లక్ష్యానికి విధేయుడిగా ఉన్నారని అన్నారు.

## కేబిఆర్ పార్క్ చుట్టూ నిర్మాణ కార్యకలాపాలను నిలువరించండి

మొదటిపేజీ తరువాయి..

ప్రాజెక్టు పై హైకోర్టులో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి కేసు వేశారు. కేబిఆర్ పార్క్ రోడ్డు విస్తరణను వ్యతిరేకిస్తూ తన ఇంటిని కూల్చొద్దని ఆయన హైకోర్టుకు వెళ్లారు. పర్యావరణ పరంగా అత్యంత సున్నితమైన కేబిఆర్ పార్క్ చుట్టూ నిర్మాణ కార్యకలాపాలను నిలువరించాలని తన పిటిషన్ లో కోరారు. చంద్రశేఖర్ రెడ్డి ఇప్పటికే ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కోర్టులో నాలుగు పిటిషన్లు పెండింగ్ లో ఉన్నాయి. కేబిఆర్ విస్తరణ ప్రాజెక్టులో తన ఇంటిని సంరక్షించాలని కోరుతూ ప్రజావాణిలోనూ దరఖాస్తు చేశారు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి. ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో తాజాగా హైకోర్టులోనూ పిటిషన్లు దాఖలు చేశారు. కేబీఆర్ పార్క్ విస్తరణలో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నేత జానా రెడ్డి ఇంటితో పాటు సినీనటుడు ఏపీ ఎమ్మెల్యే బాలకృష్ణ తో అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ ఆఫీస్ తో పాటు పాటు పలువురు సినీ ప్రముఖుల ఇల్లు కూడా కేబిఆర్ పార్క్ ప్రాజెక్టు పరిధిలోనేఉన్నాయి. కేబిఆర్ పార్క్ చుట్టూ అంటే ఇటు జూబ్లీ చెక్ పోస్ట్ నుంచి రోడ్ నెంబర్ 12 బంజారా హిల్స్ నుంచి విరంచి హాస్పిటల్ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున ఒక 6 %ఎ% పరిధిలో ఆ చుట్టుపక్కల ట్రాఫిక్ నివారించేందుకు ప్రభుత్వం కొంత ఆ రోడ్డును ఎక్స్పాన్షన్ చేయాలనుకుంటుంది. కేబిఆర్ చుట్టుపక్కల అంతాకూడా రోడ్లను వైండింగ్ చేయాలనే ఆలోచనలోఉంది. ఈ రోడ్ వైడనింగ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ట్రాఫిక్ జామ్ అవ్వడం వల్ల పెద్ద ఎత్తున సమయం వృధా అవుతుందని అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కేబిఆర్ పార్క్ చుట్టూ రోడ్ వైండింగ్ కార్యక్రమాన్ని చేపట్టింది. అయితే ఈ సందర్భంలో దీనికి సంబంధించి మొత్తంగా 300 భవనాలు ఈ రోడ్ వైండింగ్ లో కొన్ని పాక్షికంగా.. మరికొన్ని మొత్తంగా ఆస్తులు కోల్పోనున్నారు. ఇప్పటికే ఆయా ఆస్తులకు సంబంధించిన వ్యక్తులకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది.ఆ 300 భవనాలకు సంబంధించి ఎవరైతే రోడ్ వైండింగ్ లో ఈ 300 భవనాలు అడ్డంగా ఉన్నాయో వాళ్ళకి ప్రభుత్వ రేట్ ప్రకారం పరిహారం ఇవ్వాల్సి ఉంది. అయితే రోడ్డు వెడల్పుకు సహకరించాలని చెప్పేసి ఇప్పటికే ప్రభుత్వం తరపున నోటీసులు వెళ్ళాయి. ఇందులో దాదాపుగా 87 మందికి పైగా ప్రభుత్వం సంబంధించి కొంత జిహెచ్ఎంసి వాళ్ళు ఇచ్చినటువంటి నోటీసులకు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నిర్ణయానికి ఓకే చెప్పారు. అదే సమయంలో ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితిలో కొంతమంది తమ భవనాలను కోల్పోవడానికి సిద్ధంగా లేరు. అలాంటి వాటిలో ముఖ్యంగా ఇప్పుడు ప్రస్తుతం కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి ఎవరైతే కాంగ్రెస్ లీడర్ గా ఉంటున్నారో ప్రముఖ సినీ హీరో అల్లు అర్జున్ కి సంబంధించి మామ అతను ఇప్పుడు స్వయాన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కొంత వ్యతిరేకిస్తూ కోర్టుకు వెళ్లడం ఇప్పుడు కొంత రాజకీయంగా ఆసక్తిగా మారింది. ఎందుకంటే తను ఎంతో ఇష్టంగా నిర్మించుకున్న భవనాన్ని ఈ రోడ్ వైండింగ్ లో కోల్పోవడానికి సిద్ధంగా లేనన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి ప్రజావాణిలో నేను తన నోటిఫికేషన్ ప్రజావాణిలో ఒక దరఖాస్తు పెట్టుకున్నారు. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో వెయిట్ చేసి కోర్టు కు



వెళ్లారు. స్వయాన ఒక కాంగ్రెస్ నాయకుడే ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోర్టుకు వెళ్ళడంలో చాలా ఆసక్తి మారింది. అదే సందర్భంలో ఈ యొక్క రోడ్ వైండింగ్ లో ఇప్పటికే అంటే కొంతమంది ప్రముఖులు కూడా చాలా మంది ప్రముఖులు సినీ స్టార్ కి సంబంధించిన ఇల్లు కూడా కొంత ఈ భవనాలకు సంబంధించి కోల్పోయే పరిస్థితి ఉంది. కొన్ని నెలల క్రితము అల్లు అర్జున్ పుష్ప 2 కి సంబంధించి ఎంత పెద్ద ఇష్యూ అయిందో తెలిసిందే కదా. సంధ్య థియేటర్ ఘటనలో ఓ మహిళ మృతి చెందడం.. ఆ తర్వాత అల్లు అర్జున్ ను అరెస్ట్ కావడం ఒకదాని వెంబడి మరొకటి ఇష్యూస్ తెలంగాణలోనే కాదు దేశ రాజకీయాల్లో పెను సంచలనం అయింది. ఓ సాధారణ క్రిమినల్ మాదిరి అతన్ని అరెస్ట్ చేయడంపై తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. అలాంటి ఘటనలో కూడా చంద్రశేఖర్ రెడ్డి కొంతకాంగ్రెస్ నాయకుల సపోర్ట్ మద్దతు కోరే ప్రయత్నం ప్రయత్నం చేశారు. అప్పుడు రేవంత్ రెడ్డి కావచ్చు కాంగ్రెస్ మరో లీడర్ నుంచి ఎలాంటి మద్దతు లభించలేదు. అలాంటి సంఘటన తర్వాత కాస్త గమ్మున ఉన్నా కంచల చంద్రశేఖర్ రెడ్డి ఇప్పుడు ఉన్నట్టుండి ఒక్కసారి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్నివ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించడం మాత్రం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## నేడు ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

మొదటిపేజీ తరువాయి..

సాధించినట్లు ప్రకటిస్తారు. కానీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెల్లుబాటయ్యే ఓట్లలో 50 శాతానికి పైగా ఓట్లు సాధించిన వ్యక్తిని విజేతగా ప్రకటిస్తారు. ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులో ముందుగా కోటాను




నిర్ధారించాల్సి ఉంటుంది. పోలైన ఓట్లలో చెల్లని ఓట్లను తీసేసి, చెల్లుబాటయ్యే ఓట్ల లెక్క తేలుస్తారు. మొత్తం చెల్లుబాటయ్యే ఓట్లలో 50 శాతం లెక్కగడతారు. 50 శాతానికంటే ఒక్క ఓటు ఎక్కువగా సాధించిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. ముందుగా ఓట్లను కట్టలుకడతారు. ఆ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల కోసం ఒక్కొక్కరికి ఒక డబ్బా కేటాయించి వారు పొందిన ఓట్లను ఆ డబ్బాల్లో వేస్తారు. ఆ తర్వాత అభ్యర్థి సాధించిన ఓట్లను లెక్కగడతారు. ఉదాహరణకు మొత్తం 2వేల ఓట్లు పోలైతే వాటిలో 1800 ఓట్లు చెల్లుబాటైతే 901 ఓట్లు సాధించిన వ్యక్తి విజయం సాధిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు తర్వాత ఏ అభ్యర్థి 901 ఓట్ల కోటాను చేరుకోకపోతే ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభిస్తారు.ఎలిమినేషన్ ప్రక్రియలో భాగంగా అందరికంటే తక్కువ ఓట్లు సాధించిన వ్యక్తికి వచ్చిన ఓట్లలో రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. వాటిని పైనున్న అభ్యర్థులకు బదిలీ చేస్తారు. ఒక అభ్యర్థి ఎలిమినేషన్ తర్వాత కోటా ఓట్లు ఎవరికి రాకపోతే మరో అభ్యర్థిని ఎలిమినేట్ చేస్తూ.. కోటా ఓట్లు వచ్చే వరకు ఎలిమినేషన్ ప్రక్రియ కొనసాగిస్తారు. ఎప్పుడైతే విజయానికి అవసరమైన కోటా ఓట్లు అభ్యర్థి సాధిస్తారో అప్పుడు అతడిని విజేతగా ప్రకటిస్తారు. గ్రాడ్యుయేట్ ఓట్లు లక్షల్లో ఉండటం ద్వారా వాటి లెక్కింపు ప్రక్రియ ఆలస్యమవుతుంది. ఉపాధ్యాయుల ఓట్లు కేవలం వేల సంఖ్యలో మాత్రమే ఉండటంతో ఓట్ల లెక్కింపు త్వరగా పూర్తవుతుంది.

## వీహెచ్ ఇంట్లో మీటింగ్!

మొదటిపేజీ తరువాయి..

కొందరు నేతలు వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌లో కాపులకు దక్కిన ప్రాధాన్యత కాంగ్రెస్‌లో కరువైందని అన్నారు. మున్నూరు కాపులు మంత్రి వర్గంలో లేక పోవడం ఇదే మొదటి సారి. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ మున్నూరుకాపు నేతలకు కీలక పదవులు ఇచ్చింది. అంతే విధేయతతో పనిచేశామని నేతలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ కూడా మున్నూరు కాపులు అవసరాన్ని గుర్తించారని, రెండు సార్లు మంత్రి వర్గంలో తీసుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలుగా నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించారని పేర్కొన్నారు. బీజేపీ కూడా మున్నూరు కాపు నేతలకు ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ నుండి దక్కినన్ని ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు.. కాంగ్రెస్ నుండి రాలేదు. నామినేటెడ్ పోస్టుల్లో అన్యాయం జరుగుతోందని నేతలు అసహనం వ్యక్తం చేశారు. మున్నూరు కాపులను అసలు పరిగణనలోకి తీసుకోవడం లేదనే అభిప్రాయం నేతలు వ్యక్తం చేశారు. డి.శ్రీనివాస్, కేకే, వీహెచ్, పొన్నాలకు దక్కిన స్థాయి నేడు కాంగ్రెస్‌లో లేదని అసంతృప్తిగా ఉన్నారు. ఓ సామాజిక వర్గం మన మీద కుట్రలే కాదు.. దాడి చేసినంత పని



చేస్తోందన్నారు. మన ప్రాధాన్యత తగ్గిస్తే.. మనం కూడా తగ్గించడం అనివార్యమన్నారు నేతలు. మరోవైపు.. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ అంశం పై కూడా చర్చ జరిగింది. ఎమ్మెల్సీ మల్లన్న ఎత్తుకున్న నినాదం కరక్టే కానీ పార్టీ లైన్‌కు కట్టుబడి ఉండాలి, ఒక బీసీ నేతపైనే కాదు, పార్టీ లైన్ దాటిన ఇతర నేతలపై కూడా ఇదే రకమైన చర్యలు ఉండాలని నేతలు అభిప్రాయపడ్డారు. కృతజ్ఞత సభకు బదులు.. మున్నూరు కాపుల భారీ బహిరంగ సభ నిర్వహించాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు.అయితే ఈ మీటింగ్ పై కాంగ్రెస్ హైకమండ్ సీరియస్ అయింది. కుల సంఘాల మీటింగ్ పెట్టుకొని సీఎం చెప్పిన కులగనణకు సంబంధించిన దాని పైన అభినందించకుండా ఇతర కార్యక్రమాలు చేపట్టి, పార్టీని తిట్టించే ప్రయత్నం చేశారని తీవ్రంగా స్పందించారు కొత్త ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్. ఈ విషయంపై స్పందిస్తూ వీహెచ్ మీడియాతో మాట్లాడారు. పార్టీకి వ్యతిరేకంగా ఎలాంటి మీటింగ్ జరగలేదని కులగణనను అంతా అభినందించారని, మున్నూరు కాపు సభను కూడా త్వరలో ఏర్పాటు చేసి ధన్యవాదాల తీర్మానం ఏర్పాటు చేయాలని భావించామని వివరణ ఇచ్చారు. మరి వీహెచ్ మాటలపై కాంగ్రెస్ హై కమండ్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

## సిటీ బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ స్కానింగ్‌తో ప్రయాణం

### తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం

తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో అందరని కాదు కానీ.. కొంత మంది కండక్టర్స్ చిల్లరకొట్టుడు వ్యవహారం మొత్తం వ్యవస్థకే మచ్చ తీసుకొస్తోంది. ఎవరైనా బస్సు ఎక్కి పెద్ద నోటు ఇస్తే.. చిల్లర ఉన్నా లేదూ అన్నట్టు అత్యవసర ప్రయాణం చేసేవారినీ నిర్ధాక్షణ్యంగా బస్సులోంచి కిందికి దింపేసే ఘటనలు కోకొల్లలు. కొంత మంది కండక్టర్స్ చిల్లర వ్యవహారం వల్ల ఆర్టీసీ అభాసుపాలవుతోంది. కొంత మంది కండక్టర్స్ చిల్లర లేకపోతే.. టికెట్ వెనకాల తర్వాత ఇస్తామంటూ రాసి ఇస్తుంటారు. కొంత మంది




కండక్టర్స్ ప్రమేయం లేకుండా.. తమ దిగాల్సిన స్టాప్ రావడంతో హడావుడిగా దిగేస్తుంటారు. దీంతో చిల్లర తీసుకోవడం మరిచిపోతుంటారు. కొంత మంది ప్రయాణికులు ఆయా బస్సు డిపోల దగ్గర వెళ్లి మిగిలిన చిల్లర తీసుకున్న సందర్భాలున్నాయి. ఒక్కో సారి ప్రయాణికులు.. మరోసారి కండక్టర్స్ వల్ల చిల్లరకు పెద్ద ప్రాబ్లెమ్ అవుతోంది. ఒక్కోసారి కండక్టర్స్ దగ్గర నిజంగానే చిల్లర ఉండవు. ఇలాంటి సందర్భాల్లో ఈ ప్రాబ్లెమ్స్ వస్తూ ఉంటాయి. వీటన్నింటికీ విరుగుడుగా సిటీ ఆర్టీసీ బస్సుల్లో ఆన్లైన్ టికెటింగ్ విధానాన్ని తీసుకొస్తున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది.ప్యాసింజర్లకు, కండక్టర్లకు మధ్య చిల్లర గొడవలకు స్వస్తి పలికేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. సిటీ బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ తో ప్రయాణం చేయవచ్చునని తాజా ప్రకటనలో తెలిపింది. ఇక నుంచి యూపీఐ పేమెంట్స్ ద్వారా ఆర్టీసీ బస్సుల్లో టికెట్ తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టంలో భాగంగా ఆన్లైన్ టికెటింగ్ తీసుకొచ్చామంటున్నారు. త్వరలోనే మరిన్ని ఆన్లైన్ సేవలు అందుబాటులోకీ వస్తాయనీ అధికారులు తెలిపారు. చేతిలో చిల్లి గవ్వ లేకుండా కూడా ఇక నుంచి ఆర్టీసీ బస్సుల్లో తిరగొచ్చని తెలిపింది. అలా అని అకౌంట్లో డబ్బులు ఉండాల్సిందే. దీంతో చిల్లర లేదని ప్రయాణం మధ్యలో బస్సు నుంచి దింపే పరిస్థితి నుంచి ప్రయాణికులకు విముక్తి లభించనుంది.


**CHANGE OF NAME**

I, SMT. NALLI PRASHANTHI, W/o. VIPPARTHI SIVA KUMAR, R/o. H.No: 523C, BHEL, Township, RC Puram (M), Sangareddy (District), Telangana. I have changed my name to VIPPARTHI NALLI PRASHANTHI. Here after my name is known as VIPPARTHI NALLI PRASHANTHI forever.

## ప్రారంభం కాకముందే శిథిలా వ్యవస్థకు చేరుకున్న అంగన్వాడి కేంద్రం 2

* ఆయా లేకుండా ఇబ్బందులు పడుతున్న అంగన్వాడీ టీచర్
* అంగన్వాడీ టీచర్లకు భయభ్రాంతులకు గురి చేస్తున్న అంగన్వాడి సూపర్వైజర్లు
* ఇసుకకు బదులు పూర్తిస్థాయిలో డస్ట్ వినియోగం
* పై స్థాయి నుండి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు కమిషన్లు ఇస్తూ కాంట్రాక్టర్లు మాయ చేస్తున్నారంటూ ఆరోపణలు
* ఎక్కడ నిబంధనలు పాటించని వైనం
* పట్టించుకోని ఇంజనీరింగ్ విభాగం అధికారులు



**సాక్ష్యం (పాపన్నపేట మార్చ్ 2)** మండల కేంద్రమైన పాపన్నపేటలో అంగన్వాడి కేంద్రం 2 నూతన నిర్మాణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా శిథిలా వ్యవస్థకు చేరుకున్న అంగన్వాడి కేంద్రం, అంగన్వాడీ కేంద్రం రెండు సంవత్సరాలు కాకముందే, శిథిలా వ్యవస్థకు చేరుకుంది, అంగన్వాడి కేంద్రం నిర్మాణంలో ఇసుక వాడకుండా డస్ట్ తో కట్టడంతో గోడలు నిర్మించిన తర్వాత సరిగా క్యూరింగ్ చేయకపోవడం వలన గోడలకు, మరియు బిల్డింగ్ మొత్తం కూలిపోయి స్థితికి వచ్చింది.బాత్రూం వసతులు కూడా లేకుండా పోయాయి కనీసం నీరు వసతి లేనిచో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వంట రూములో ఎలాంటి పైపులైన్ ఇవ్వకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వాయించాడని ఆరోపణలు వస్తున్నాయి అధికారుల జాప్యం వల్ల ఇలా జరిగిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భక్తుల కోరికలు తీర్చే దైవం పెద్దమ్మ తల్లి :నీలం మధు ముదిరాజ్

* ఘనంగా పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం.



**మెదక్ జిల్లా ప్రతినిధి 2 మార్చ్ సాక్ష్యం:** పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నీలం మధు..సకల కోరికలు తీర్చే దైవం పెద్దమ్మ తల్లి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటి పరిధిలోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి వార్షికోత్సవంలో ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు, నిర్వాహకులు నీలంకు ఘన స్వాగతం పలికి సత్కరించారు, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఆలయాల నిర్మాణం తో పాటు వార్షికోత్సవాలు నిర్వహించడం వల్ల గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల్ ప్రజాపరిషత్ అధ్యక్షులు, దుండిగల్ మున్సిపాలిటీ సంఘం ప్రెసిడెంట్ చిన్నంగి వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ రవికుమార్, తలారి వెంకటేశ్, మహేష్, ఉప్పరి కృష్ణ,యాదగిరి, ఎంపీ మాణిక్యరావు, నారబోయిన శ్రీనివాస్, సుంకరబోయిన మహేష్, బాబ్లు, ప్రవీణ్, ఉత్సవ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## పీ.హెచ్.సీ తనిఖీ చేసిన కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి 2 మార్చ్ సాక్ష్యం:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నందున, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. చిన్న శంకరంపేట ఆర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. పీ హెచ్ సిలోని ఇన్ పేషంట్ వార్డ్, ల్యాబ్, టీకాలు ఇచ్చే గది, ఔషధాలను నిలువ ఉంచిన డ్రగ్ స్టోర్ తదితర విభాగాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. . వైద్య సేవల కోసం పీ హెచ్ సి కి వచ్చిన రోగులను పలుకరించి, వారికి అందుతున్న వైద్య సేవల తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విఠలేశ్వరున్నీ దర్శించుకున్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవ రెడ్డి

* నారాయణఖేడ్ నియోజకవర్గం



**మార్చ్ 2(సాక్ష్యం న్యూస్ )** నగల్ గిద్ద మండల పరిధిలోని ఏనాక్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన విఠలేశ్వర మందిరంలో సప్తహ ముగింపు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం గ్రామ పెద్దలు ఎమ్మెల్యే గారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు అంజి రెడ్డి pacs వైస్ చైర్మన్,విఠల్ రెడ్డి,నర్సప్ప మాజీ ఎంపీటీసీ,శ్రీనివాస్ రెడ్డి,అంజి రెడ్డి మాజీ సర్పంచ్, సంగన్న న్యాయవాది, గుండె రావు పాటిల్,మల్ల రెడ్డి,రాజు రెడ్డి,విఠల్,సంజీవ రెడ్డి,మారుతి,అనిల్ రెడ్డి,గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్కకు వినతి పత్రం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 02, (సాక్ష్యం న్యూస్),** ఆదివాసి తెగల సాంస్కృతిక పునరుద్ధరణ కోసం ఆదివాసి ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)కు ఆదివాసి 9 తెగల సమన్వయకర్త రామ కృష్ణ ఆదివారం హైదరాబాదులోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ వర్గాలను ఇతర మతాలకు వేగంగా మార్చడాన్ని ఆపగల అతి పురాతన ఆదివాసీ సంస్కృతి, ఆచారాలు మరియు సంప్రదాయాలను రక్షించడానికి ఆదివాసీ ధార్మిక పరిషత్ ఏర్పాటే మార్గమని, తద్వారా సంస్కృతి పరిరక్షణ తో పాటు ఏజెన్సీ లో ట్రైబల్ టూరిజం పెరుగుతుందని వివరించారు. ఆదివాసీలు సహజంగానే వారి స్వంత ఆచారాలతో దేవతలను పూజిస్తారని,ఆదివాసీ ధార్మిక పరిషత్ ఏర్పాటు 5వ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసీ వర్గాల పెద్దలతో ప్రకృతి దేవత ప్రార్థనా పద్ధతులను మెరుగుపరుస్తుందని, ఏజెన్సీ ప్రాంతాలలో ఇతర మతాలను నిలిపివేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీ ధార్మిక పరిషత్ ప్రతిపాదన జాతీయ స్థాయిలో ఏర్పాటుకు ఒక రోల్ మోడల్గా ఉంటుందని దేశవ్యాప్తంగా 12 కోట్ల మంది ఆదివాసీలు వారి దేవత గుర్తింపు వారి పురాతన ఆచార ఆరాధన పద్ధతులకు గర్వపడతారని తెలిపారు. ఆదివాసీ ధార్మిక పరిషత్ఏర్పాటు శాసనసభ హోదా కోసం, ఆదివాసీ దేవాలయాలు జాతరలను రాష్ట్ర ఎండోమెంట్ శాఖ నియంత్రణలో నుండి తొలగించాలని అన్నారు.సమ్మక్క - సారలమ్మ జాతర, ములుగు(జిల్లా)లోని మేడారం (పూర్వపు వరంగల్) తెలంగాణలో ఇది ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన పండుగ అని భక్తులు ప్రతి ప్రత్యామ్నాయ సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఏటూరునాగారం రిజర్వ్ ఫారెస్ట్లోని ఇంటీరియర్ ఏజెన్సీకి సుమారు 1 కోటి మంది భక్తులు తరలివస్తారని,ఈ ఆధ్యాత్మిక ప్రదేశంలోనేఆదివాసి ధార్మిక పరిషత్ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలోఆదివాసి ధార్మిక పరిషత్ సభ్యులుగా 9 ఆదివాసీ తెగల ప్రతినిధులతో ఏర్పాటు చేయాలని ( కోయ, గోండ్, కోలం, పర్ధన్, అంధ్,తోటి నాయక్పాడ్, చెంచు, కొండ రెడ్డి)ఆదివాసీ ధార్మిక పరిషత్ లో ఆదిలాబాద్లోని కేస్లాపూర్ నాగోబా, ఆదిలాబాద్లోని కోటపరంధోలే జంగుబాయి,రచ్చ కోట లోని అడెల్లి పోచవ్వ రాజరాజేశ్వర స్వామి ,చింతూరులోని నాయక్పోడ్ల లక్ష్మీదేవర, ఖమ్మం, నిర్మల్లోని భీమన్న,గట్టమ్మ చెంచుల బైరపూర్లోని భ్రమరాంబ, సలేశ్వరం లింగమయ్య క్షేత్రాలలో పాటు ఆదిలాబాద్లోని పాట్నాపూర్ పూలాజీ బాబా మందిరం, వరంగల్లోని గుంజేడు ముసలమ్మ మరియు ఆదివాసీ కొయత్తూరు తెగకు చెందిన వారి ఇంటిపేరు గలవారు పూర్వ వరంగల్ ఖమ్మం జిల్లాలలో నిర్వహించే చుంచ బాలకుమారుడు, దనసరి వారి చిక్కెల్పు (పమిడి పడగ) , పర్శిక వారి పగిడిద్దరాజు, కల్తీ వారి గాదెరాజు, పెనకకు చెందిన పగిడిద్దరాజు, సనపకు చెందిన గోవిందరాజులు. జోగ వారి లక్ష్మీదేవి, కుర్సం వారి ఉరియ మారో, రేగా వారు పిడగ రాజు, కోర్సా దండిమారి, ఒజ్జ వాటి బంగారు వజ్జయ్య, తుర్స, సువర్ణపాక వారి నాగులమ్మ మొదలైనవి ఉన్నాయి అని అన్నారు.5వ షెడ్యూల్ ఇంటీరియర్ ఏజెన్సీ అంతటా విస్తరించిన ప్రకృతి దేవతల క్షేత్రాలను అభివృద్ధి చేయడానికి , గిరిజన ఆచారాలు సంప్రదాయాల ప్రకారం ఆధ్యాత్మిక పద్ధతులను ప్రోత్సహించడానికిఅన్ని ఆదివాసీ తెగలకు చెందిన కార్యనిర్వాహక సభ్యులతో ఏర్పాటు చేయాలని రిటైర్డ్ ఉద్యోగులు ఆదివాసీల ఆచారాలు,సంప్రదాయాలను ఆచరించే వర్గాల పెద్దల సలహాలు, సూచనలతో అన్ని జాతరలను, పండగలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఆదివాసీ పూజారులు ఆదివాసీ గ్రామ పెద్దలు సర్మేడి, పటేల్, దొర, వడ్డే,కటోడా) కోసం గౌరవ వేతనం ప్రకటిస్తూఆదివాసీ ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆదివాసీ ధార్మిక పరిషత్ సృష్టి ద్వారా ఏజెన్సీలో ఆదివాసీ దేవత స్థానాలను అభివృద్ధి చేయడమే కాకుండా 5వ షెడ్యూల్ ఏజెన్సీలో ట్రైబల్ టూరిజాన్ని కూడా ప్రోత్సహిస్తుందని, ఇది నిరుద్యోగ గిరిజన వర్గాలు, యువజన సహకార సంఘాలకు ఆర్థిక వనరుగా ఉంటుందని 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాలలో వామపక్ష భావజాలం నుండి ఆదివాసీ యువత దూరం కావడానికి కూడా ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఆదివాసీలు ఈ దేశ మూల్ నివాసీలు ప్రకృతి దేవత మొదటి పూజారులు అని అన్ని మానవ శాస్త్రవేత్తలు, మేధావులు రాజకీయ నాయకులు అంగీకరిస్తున్నారని తెలిపారు.

భవిష్యత్తులో భారతదేశంలోని ప్రతి పౌరుడు కూడా అన్ని రంగాలలో వ్యక్తిగత అభివృద్ధి కోసం శాంతి, సౌహార్దంతో అన్ని సమాజాలను మనుగడ సాగించడానికి దయచేసి ఆదివాసీలను రక్షిం చండి దేశం కోసం వారి సంస్కృతి, ఆచారాలు సంప్రదాయాలను రక్షిం చండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాబురావు, ఆత్రం సక్కు మాజీ శాసనసభ్యులు , ఆదివాసీ మహిళా శక్తి నాయకురాలు ఈక సులోచన ,తదితరులు, పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు..



* సామాన్యుల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం..
* నీలం మధు ముదిరాజ్..
* డాక్టర్లను,నిర్వహకులను సన్మానించిన నీలం..

**మెదక్ జిల్లా ప్రతినిధి 2 మార్చ్ సాక్ష్యం:** పేదల ఆరోగ్య పరిరక్షణకు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం చిట్కుల్ గ్రామంలో నీలం మధు సహకారంతో బిగ్ టీవీ - మెడీ స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గ్రామాలలో సామాన్యులకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం కాలుష్యం, రసాయనాలతో పంటల్ని పండించడం, కలుషిత ఆహారం తీసుకోవడం, శరీరానికి తగిన వ్యాయామం లేకపోవడం వలన అనేక వ్యాధుల బెడద పెరిగిందన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా తమ రోగాన్ని తెలుసుకుంటే తగిన చికిత్స తీసుకోవడానికి ఆస్కారం దొరుకుతుందని, దీంతో వ్యాధి ప్రారంభంలోనే స్వల్ప కాలిక చికిత్సలతో నయం చేసుకోవచ్చన్నారు. అయితే ప్రజలలో వ్యాధుల పట్ల అవగాహన లోపం తో పాటు పేదరికం వలన చాలా మంది వ్యాధి నిర్ధారణ పరీక్షలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు. దీంతో వ్యాధులు ముదరడంతో తీవ్ర అనారోగ్యనికి గురయ్యే అవకాశం ఉందని, కొన్ని సందర్భాలలో ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కోసం ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు తప్పనిసరిన్నారు. వైద్య శిబిరాల్లో ఏర్పాటు చేసే రోగ నిర్ధారణ పరీక్షలతో వ్యాధిని తెలుకుని అందుకు తగిన చికిత్స చేస్తారని స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనర్థం ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపు ను ప్రతి ఒక్కరూ విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మెగా మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసిన బిగ్ టీవీ - మెడిస్టార్ హాస్పిటల్ వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెడి స్టార్ హాస్పిటల్ ఎండి Dr కిరణ్,మేనేజింగ్ డైరెక్టర్ Dr లత,డాక్టర్లు రాష్మిక, శివ మోహన్ రెడ్డి,సంతోష్, ప్రకాశ్,కాంగ్రెస్ నాయకులు పొట్టి నారాయణరెడ్డి, వి నారాయణ రెడ్డి, చాకలి వెంకటేష్ , వల్లేపు వెంకటేష్, సుంకరి బుజ్జి, గౌరీ శంకర్, అనిల్, శ్రీను,మెడికల్ క్యాంపు నిర్వాహకులు, డాక్టర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాలలు మిలిటెంట్ పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

* జాతీయ మాల మహానాడురాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):** రాజ్యాంగ విరుద్ధంగా అశాస్త్రీయంగా ఎస్ సీ వర్గీకరణ జరిగిందని, మాలలు మిలిటెంట్ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు.జాతీయ మాలమహానాడు ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం హన్మకొండ నందనార్ మాల భవన్ లో జిల్లా అధ్యక్షులు బొల్లం రాంకుమార్, అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హజరైన రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలని అణిచివేసే కుట్రలకు పాల్పడుతున్నారని వాపోయారు,షమీమ్ అక్తర్ కమిటీ తప్పుల తడాఖా అని అన్నారు.ఇంతవరకు ఆ రిపోర్ట్ ఎందుకు భయట పెట్టడం లేదని ప్రశ్నించారు? మార్చిలో వర్గీకరణ చట్టబద్దతకు పూనుకుంటే మాలల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి వస్తుందని అన్నారు, మందకృష్ణ మాదిగ మాలలపైన ద్వేషాన్ని చూపడం సరికాదని అన్నారు. మాల ఉపకులాల మధ్య చిచ్చుపెట్టడం పనికిమాలిన చర్యలన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ ల శాతాన్ని 20శాతం కి పెంచాలని అన్నారు. మాలల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. ఈ మనువాదుల కుట్రలను ఎదుర్కోవడానికి మాలలు ప్రత్యక్ష మిలిటెంట్ తరహా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో ప్రొ. ఎర్రగట్టు స్వామి ప్రొ. సదాశివుడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిటిమళ్ళ సమ్మయ్య రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లం రాంకుమార్ నాయకులు కర్రి శ్యాంబాబు దండ్రి శ్రీనివాస్ పాడుగల నర్సయ్య మల్లం రాజ్ కుమార్ పనికర శ్రీనివాస్ ఉసిల్ల ఉదయ్ గరిగె అనిల్ బెజ్జం పాపారావు కాళేశ్వరం రామన్న మందుల రఘు రామిండ్ల బాబురావు సంపతి రఘు అంకూస్ రవి సింహాద్రి జనగాం రవి తదితరులు పాల్గొన్నారు.



## ఒకే వేదికపై తాజా, మాజీ ఎమ్మెల్యేలు

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా నర్సంపేటడివిజన్ లోని ఓ వివాహ వేడుకలో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు కూతురు వివాహ వేడుక దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించే క్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సైతం ఒకే సమయంలో రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.వేరు వేరు పార్టీలకు చెందిన అగ్ర నాయకులు ఒకే వేదికను పంచుకోవడం చర్చనీయాంశంగా మారింది. గడచిన కొన్నేళ్లుగా దొంతి మాధవ రెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి ఇలా ఒకే వేదికను కలిసి పంచుకున్న ఘటనలు ఎప్పుడూ చోటుచేసుకోలేకపోవడంతో హాట్ టాపిక్ మారింది. వాస్తవానికి ఒక పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకుల ఫంక్షన్స్ లో ఆయా పార్టీల నేతలే ప్రధాన అట్రాక్షన్ గా నిలుస్తుంటారు. కార్యకర్తలకు అండగా ఉన్నామన్న భరోసాను కలిగిస్తారు. కాగా నర్సంపేట నియోజకవర్గంలో ఇరు పార్టీల అగ్ర నేతలు ఒకే వేడుకలో ఎదురుపడటం ప్రాధాన్యత సంతరించుకుంది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా వేడుకలు

**సాక్ష్యం న్యూస్ సదాశివపేటసంగారెడ్డి జిల్లా.** అనంతసాగర్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక:కొండాపూర్: చిన్నతనం నుండి ఒకే పాఠశాలలో చదువుకొని నేడు వివిధ ప్రాంతాల్లో స్థిరపడి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసుకుంటున్న వారంతా 15 ఏళ్ల తర్వాత తమ పాఠశాలలో కలుసుకొని ని ఒకరినొకరు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆదివారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 -2010వ సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది . ఈ సందర్భంగా తమ పాఠశాల రోజులను గుర్తు చేసుకుంటూ సంతోషంగా ఆడిపాడారు. తమకు చదువు, ఆటలు నేర్పిన గురువులను పూల మాలలు, శాలువాలతో గురు వులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు .



## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ మాసం ప్రారంభ శుభాకాంక్షలు

* సద్దాం హుస్సేన్ ఎంఏ పొలిటికల్ సైన్స్ బీఈడీ సీనియర్ జర్నలిస్ట్ పాపన్నపేట



**సాక్ష్యం (పాపన్నపేట మార్చ్ 2)** రంజాన్ నెల ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు పాపన్నపేట సీని యర్ జర్నలిస్ట్ సద్దాం హుస్సేన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసం లో నెల రోజులపాటు నియమ నిష్ఠలతో ముస్లింలు కఠిన ఉప వాస వ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని క్రమ శిక్షణ దాతృత్వం ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అన్నారు.ముస్లింలు అతి పవిత్రంగా భావించే ఈ నెలలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని,ప్రతి రోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని,ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్ను ఆకాశం నుంచి పంపిం చారని ముస్లింల నమ్మకం అన్నారు.మనిషిలోని చెడు భావా ల్ని, అధర్మాన్ని,ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని,రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదర సోదరీ మణుల అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## వివాదాల పరిష్కారానికి ఉత్తమ వేదిక 'లోక్ అదాలత్'

* ఖానాపురం ఎస్ ఐ సిహెచ్ రఘుపతి




**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ):** కక్షిదారుల మధ్య నెలకొన్న వివాదాలను మధ్య వర్తిత్వం ద్వారా పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ ఉత్తమ పరిష్కార వేదిక అని వరంగల్ జిల్లా ఖానాపురం ఎస్ ఐ సిహెచ్ రఘుపతి అన్నారు. ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ఈ నెల 8న నర్సంపేట కోర్టులో జరుగు జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకో వాలన్నారు.ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్ లో సత్వరం పరిష్కరించుకోవచ్చునని తెలిపారు.యాక్సిడెంట్ , సివిల్ , చీటింగ్ , చిట్ ఫండ్ , భూ తగాదాలు, వివాహ సంబంధ, చిన్నచిన్న దొంగతనాలు, ట్రాఫిక్ చాలాన్లు, డ్రంక్ అండ్ డ్రైవ్ , కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీలు, టెలిఫోన్ బకాయిల, కొట్టుకున్న, సైబర్ క్రైమ్లకు సంబంధించిన కేసులను ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.రాజీయే రాజమార్గం-అనే నానుడి అక్షరాల నిజం చేసేందుకు జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు.మార్చి8 న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఖానాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కక్షి దారులకు తోడ్పాటు అందించడానికి మా కోర్టు కానిస్టేబుల్ పాశం లింగమూర్తి, ఇతర సిబ్బంది సీతారామరాజు సునీల్ ఎర్రయ్య రాంబాబుల ద్వారా పూర్తి సమాచారం కోసం స్థానిక పోలీస్ స్టేషన్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

## జయ పాఠశాలలో సైన్స్ ఫెయిర్

**కోదాడ మార్చి 2 (సాక్ష్యం)** పట్టణంలో జయ పాటశాలలో ఆదివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. బొమ్మల కొలువు, డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్, నానో ట్యూబ్ నమునా, ఇతర ప్రయోగ నమునాలను ఆకట్టుకున్నాయి. కోదాడ, అనంతగిరి ఎంఈఓలు సలీం షరీఫ్, శ్రీనివాస్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ నిర్వహణ వలన విద్యార్థులకు సైన్స్ పై అవగాహన ఏర్పడుతుందన్నారు. కరస్పాండెంట్ జయవేణు గోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, చిలువేరువేణు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

* మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**మిర్యాలగూడ డివిజన్ మార్చి 02 (సాక్ష్యం న్యూస్)** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు ఆదివారం పట్టణం లోని సీతారాంపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ క్లినిక్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా పట్టణంలోని అన్ని వార్డులలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి స్థానికంగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ప్రాణాలు కాపాడే విధంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితిలో ప్రాథమిక జీవితాన్నించి మెరుగైన వైద్య సేవలు అదేవిధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. స్త్రీలకు ప్రత్యేకంగా ఈ క్లినిక్ లో వైద్య సేవలు అందించబడుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు నాయకులు రవి నాయక్ గాదే పద్మ, గుంటోజు వీరాచారి, విష్ణు, భాస్కర్, అచ్చయ్య, లింగమ్మ, జ్ఞానేశ్వరి, రేణుక, సతీష్, సత్యనాయణ తదితరులు పాల్గొన్నారు.

## జీవుడికి దేవునికి మధ్యగల అడ్డును తొలగించే త్రైత సిద్ధాంత గ్రంథాలు




**కోదాడ మార్చి 2 (సాక్ష్యం)** మనుషులకు, దేవునికి మధ్య అడ్డుగా ఉన్న మాయను ఎలా తొలగించుకోవాలో త్రైత సిద్ధాంత గ్రంథాలు వివరంగా తెలుపుతాయని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో ఇంటింటికి తిరిగి ధర్మ ప్రచారం చేశారు. భగవద్గీత, బైబిల్, ఖురాన్ గ్రంథాలను మత గ్రంథాలుగా భావించడం వల్ల దేవుని జ్ఞానం అర్థం కాకుండా పోయి, మత మార్పిడులు జరుగుతున్నాయన్నారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, బైబిల్, ఖురాన్ తదితర 100 గ్రంథాలను చదివితే మతానికి, దేవునికి సంబంధం లేదనే విషయం అర్థమవుతుందన్నారు. శ్రీకృష్ణుని నిజ భావాన్ని త్రైత సిద్ధాంత గ్రంథాలు తెలుపుతున్నాయన్నారు. ప్రచారంలో వంగాల మహేష్, జాస్తి శివరామకృష్ణ, ముత్తవరపు శైలజ, బుద్ధా సిరి, దైద శ్రీనివాస్, నర్సింహారావు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ




**కోదాడ మార్చి 2 (సాక్ష్యం)** హైదరాబాద్ వాస్తవ్యులు,న్యాయవాది నకిరికంటి వెంకట లక్ష్మీ నరసింహారావు కాంతామణి దంపతుల 50వ పెళ్లి రోజు సందర్భంగా వారి సహకారంతో ఆదివారం నాడు కోదాడ లోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల కేంద్రం లోని పిల్లలకు అల్పాహారం,అరటిపండ్లు అందజేయటం జరిగింది.ఈ సందర్భంగా వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు మాట్లాడుతూ తమ పెళ్లి రోజున ఇలాంటి సేవా కార్యక్రమాలకు తోడ్పాటు అందించటం మానవత్వానికి నిదర్శనం అని వారికి,వారి కుటుంబానికి వాసవి మాత అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు,కార్యదర్శి పత్తి నరేందర్, డిఐ చల్లా లక్ష్మి నర్సయ్య పాల్గొన్నారు.

## అరుణోదయ సమిష్టి మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నాయిని మల్లయ్య




**కోదాడ మార్చి 2 (సాక్ష్యం)** అరుణోదయ సమిష్టి మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం వరంగల్ కాశిబుగ్గ డీసెంట్ ఫంక్షన్ హాల్ లో సుమారు 300 సభ్యులతో తృతీయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది రాష్ట్ర అధ్యక్షుడు వణిదల మురళీమోహన్ రాష్ట్ర చైర్మన్ మల్లేశం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా నాయన మల్లయ్య ను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ అరుణోదయ సమిష్టి మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ మరియు సూర్యాపేట సభ్యులు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎన్నుకున్నందుకు పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ కమిటీ సభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 02,(సాక్ష్యం న్యూస్),** పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని నాగులమ్మ దేవత గుడి కమిటీ సభ్యులు ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు జానంపేట గ్రామంలో మార్చి 4 నుండి 8వ తారీకు వరకు జరుగు నాగ దేవత జాతరకు ఆయనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , మణుగూరు సింగరేణి ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ ఉపాధ్యక్షులు కృష్ణం రాజు , నాగులమ్మ గుడి కమిటీ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## నర్రా మోహన్ రెడ్డిని పరామర్శించిన గుత్తా సుఖేందర్ రెడ్డి



**చిట్యాల మార్చ్ 02(సాక్ష్యం);** చిట్యాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్రా వినోద భర్త నర్రా మోహన్ రెడ్డి అనా రోగ్యం కారణంగాఎల్ బి నగర్ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతుండడంతో ఆయనను పరామర్శించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం జరిగింది ఆయన వెంట వట్టిమర్తి మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి ఉన్నారు.

# భూమి, విముక్తి పోరాటాల వారసత్వంతో ముందుకెళ్లాలి

* గాదే శ్రీనివాసరెడ్డి 43 వ వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి
* కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం అని ఎర్రజెండా వైపు ప్రజలు నిలబడే రోజులొచ్చాయి
* ప్రజా ఉద్యమాలతో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో తీసుకెళ్లి సమరశిలా పోరాటాలు నిర్వహించాలి





**మిర్యాలగూడ డివిజన్ మార్చి 02 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వంతో భూమి విముక్తి పోరాటాల వారసత్వాన్ని కొనసాగిస్తూ కమ్యూనిస్టు పార్టీలు ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మిర్యాలగూడ పట్టణంలో అమరవీరుడు గాదే శ్రీనివాస్ రెడ్డి గారి 43 వర్ధంతి సభలో వారు పాల్గొని మాట్లాడటం జరిగింది. మిర్యాలగూడ ప్రాంతంలో పేద ప్రజనికానికి భూమి దక్కాలని ఎర్రజెండా నాయకత్వాన ప్రతి పేదవాడీ కోసం జరిగిన మహోత్తర భూ పోరాటంలో పాల్గొని బడుగు బలహీన వర్గాల కోసం తన ప్రాణాన్ని ధారబోసినటువంటి కామ్రేడ్ గాదే శ్రీనివాస్ రెడ్డి వారసత్వాన్ని కొనసాగించడానికి

**సిపిఎం పార్టీ కార్యకర్తలంతా అహర్నిశలు కృషి చేయాలని వారు ఈ సందర్భంగా తెలిపారు.**

పాలకుల విధానాలు చూసి ప్రజలు విసిగిపోయారని రాబోయే కాలమంతా ఎర్రజెండాదేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు.పేదల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనన్నారు. దోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని కమ్యూనిస్టులను అంతం చేయడం ఎవరి తరం కాదని చెప్పారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని తెలిపారు అమెరికాలో ట్రంప్ గెలిస్తే దేశానికి లాభం జరుగుతుందని మోడీ పరివారం భావించారని కానీ భవిష్యత్తులో ఇది దేశ ఆర్థిక వ్యవస్థ పై భారం పడుతుందని చెప్పారు. ట్రంపు ఆంక్షలు వల్ల భవిష్యత్తులో దేశ యువతకు నష్టం జరుగుతుందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మెజార్టీ కోల్పోయిన స్వభావం మాత్రం మార్చుకోలేదని విమర్శించారు సంక్షేమాన్ని రద్దుచేసి రాజ్యాంగాన్ని చట్టాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు మైనార్టీల పై దాడులు చేస్తూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని విమర్శించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా రైతు ఉద్యమాలు జరుగుతున్నాయని భవిష్యత్తులో శ్రామికరంగా ఉద్యమాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ఇచ్చిందని ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం స్వేచ్ఛ కల్పిస్తూ నిర్బంధాలను రద్దు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అఖిలపక్షాల అభిప్రాయాలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలకు గురికావాల్సి వస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారి మల్లేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుల రవి నాయక్ మల్లు గౌతమ్ రెడ్డి, మహిళా సంఘం సీనియర్ నాయకురాలు, శీనన్న గారి సహచరి గాదె పద్మమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి అరుణ, నాయకులు గాయం వీరారెడ్డి బ్రహ్మాచారి, వినోద్ నాయక్, మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రతిభ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

* బక్కలవాడ హైస్కూల్ హెడ్మాస్టర్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి
* యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి




**మిర్యాలగూడ డివిజన్ మార్చి 02 (సాక్ష్యం న్యూస్)** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను మిర్యాలగూడ పట్టణంలో బక్కలవాడ హైస్కూల్ కేంద్రంలో విడుదల చేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ బక్కలవాడా హెడ్మాస్టర్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు మరియు మొదటిసారి పరీక్షలకు హాజరై విద్యార్థులలో ఆందోళన భయం లాంటి వి ఉండకుండా విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతుంది అన్నారు. విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మాటలతో పాస్ అయి ఉన్నత స్థానాలకు ఎదగాలని భారత విద్యార్థి పేడరేషన్ ఎస్ఎఫ్ఐ కోరుకుంటున్నారు. ప్రభుత్వ ,ప్రవేట్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో చదువుకునే పేద మధ్య తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదివితే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు శ్రమ మీ ఆయుధం అయితే విజయం మీ బానిస అవుతుందని సంగతి గుర్తుంచుకోవాలని అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఎప్పుడు బంద్ లు ఆందోళనలు కార్యక్రమాలు కాకుండా విద్యార్థులకు మోడల్ టాలెంట్ టెస్ట్, మోడల్ ఎంసెట్, మరియు విద్యార్థులకు క్రీడా పోటీ లాంటి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రవి అస్తమిచని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్, చేగువేరా ఆశయాలతో స్వాతంత్ర ,ప్రజాస్వామ్య ,సోషలిజం లక్ష్యాలతో దేశభక్తి గల విద్యార్థి సంఘం గావుంటుందని అన్నారు . మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ దృఢ సంకల్పంతో పనిచేస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ లో విద్యార్థులు చేరి అందరికీ విద్యా వైద్యం అందింతవరకు భారత విద్యార్థి పరిరక్షణ సమస్యల పోరాటాలు నిర్వహిస్తుందని ఈ పోరాటంలో విద్యార్థులు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయ క్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు కార్యదర్శులు జగన్ సైదా నాయక్ స్కూల్స్ డైరెక్టలు జైరాజ్ సార్ శ్రీనివాస్ రెడ్డి సార్ యూటీఎఫ్ నాయకులు దాశివ శ్రీను శ్రీరామ్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న ప్రసన్న నాయకులు అఖిల్ అనిల్ బన్నీ రవి కిరణ్ కొండక్ నరేష్,శివ ,ప్రసాద్ గణేష్,సాయి , మహేష్ ,మనోజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రతిభ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి



* ఎస్ ఎఫ్ ఐ మాజీ రాష్ట్ర నాయకులు దీరావత్ శ్రీను నాయక్

**మిర్యాలగూడ డివిజన్ మార్చి 02 (సాక్ష్యం న్యూస్):** నల్గొండ జిల్లా దామరచర్లలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను దామరచర్ల కేంద్రంలో విడుదల చేయడం జరిగింది. అనంతరం మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు దీరవత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పేపర్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు మరియు మొదటిసారి పరీక్షలకు హాజరై విద్యార్థులలో ఆందోళన భయం లాంటి వి ఉండకుండా విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతుంది అన్నారు. విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మాటలతో పాస్ అయి ఉన్నత స్థానాలకు ఎదగాలని భారత విద్యార్థి పేడరేషన్ ఎస్ఎఫ్ఐ కోరుకుంటున్నారు. ప్రభుత్వ ,ప్రవేట్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుకునే పేద మధ్య తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదివితే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు శ్రమ మీ ఆయుధం అయితే విజయం మీ బానిస అవుతుందని సంగతి గుర్తుంచుకోవాలని అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఎప్పుడు బంద్ లు ఆందోళనలు కార్యక్రమాలు కాకుండా విద్యార్థులకు మోడల్ టాలెంట్ టెస్ట్, మోడల్ ఎంసెట్, మరియు విద్యార్థులకు క్రీడా పోటీ లాంటి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రవి అస్తమిచని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్, చేగువేరా ఆశయాలతో స్వాతంత్ర ,ప్రజాస్వామ్య ,సోషలిజం లక్ష్యాలతో దేశభక్తి గల విద్యార్థి సంఘం గావుంటుందని అన్నారు . మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ దృఢ సంకల్పంతో పనిచేస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ లో విద్యార్థులు చేరి అందరికీ విద్యా వైద్యం అందింతవరకు భారత విద్యార్థి పరిరక్షణ సమస్యల పోరాటాలు నిర్వహిస్తుందని ఈ పోరాటంలో విద్యార్థులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ పదో తరగతి విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్న. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న ఉపాధ్యాయులు సత్యనారాయణ జాన్ పీటర్ శ్రీను హనుమంతు శంకర్ ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్ శంకర్ హుస్సేన్ సందీప్ భార్గవ్ రాజేందర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

* కారును ఢీ కొట్టిన లారీ అక్కడికక్కడే ఇద్దరు వ్యక్తులు మృతి
* జాతీయ రహదారిపై ట్రాఫిక్ క్లియర్ చేసిన పోలీసులు



**చిట్యాల మార్చ్ 02(సాక్ష్యం);** విజయవాడ హైదరాబాదు జాతీయ రహదారి 65 పై ఆదివారం తెల్లవారుజామున లారీ కారును ఢీకొట్టడంతో సయ్యద్ నవాజ్ (28) మహమ్మద్ జుబేరా (28) తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం మృతుడు వత్తిపరంగా వెల్డర్ పని చేయుచున్నాడు ఆ పనిలో భాగంగా శనివారం సాయంత్రము తన వ్యాపార భాగస్తుడు అయినా షోయబ్ సయ్యద్ సలీం స్నేహితుడు మహమ్మద్ సల్మాన్ లు కలిసి నల్లగొండ నుండి TC05-8-2054 నెంబర్ గల బేలోనా కారులో హైదరాబాద్ వెళ్లి వెల్డింగ్ పనులు చూసుకొని అదే కారులో నల్గొండకు బయలుదేరి వస్తుండగా హైదరాబాద్ విజయవాడ రహజాతీయ రహదారిపై పెద్ద కాపర్తి శివారులోకి వచ్చేసరికి తెల్లవారుజామున RT -11-GB-7376 నెంబర్ గల లారీ డ్రైవర్ అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వెనక నుండి కారును ఢీకొట్టడంతో కారు ముందు వెళ్తున్న NL 07-D-0613 నెంబర్ గల సమన్వి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టడంతో బస్సు ముందు వెళ్తున్న TS-05-FN-1341 నెంబర్ గల క్రెటా కార్ ను ఢీకొట్టడం జరిగింది ఈ ప్రమాదంలో బెలినో కార్ ముందు వెళ్తున్న బస్సును ఢీకొట్టడంతో కారు నడుపుతున్న సయ్యద్ నవాజ్ ముందు కూర్చున్న మహమ్మద్ జుబేరాలు బలమైన గాయాలుతో అక్కడికక్కడే చనిపోయారు బెలోనో కారులో వెనుక కూర్చున్న షోయబ్ ముస్తఫా,సల్మాన్ లకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం నల్గొండలోని నవ్య హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఎప్పుడు తీవ్ర రద్దీగా ఉండే జాతీయ రహదారిపై ప్రమాదం జరగడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ అంతరాయం కలగడంతో పోలీసులు ప్రమాదం జరిగిన వాహనాలను రోడ్డు పక్కకు జరిపి ట్రాఫిక్ ను క్లియర్ చేయడం జరిగింది ఫిర్యాదుదారని తండ్రి సయ్యద్ నయీమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నకిరేకంటి ధర్మ తెలిపారు.

## నాగంపల్లి మోతయ్యకు నివాళులర్పించిన వేముల పుష్ప



**చిట్యాల మార్చ్ 02(సాక్ష్యం);** చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన నాగంపల్లి మోతయ్య (69) అనారోగ్యంతో మరణించడంతో ఆయన పార్థివ దేహానికి పూలమాలలువేసి నివాళు అర్పించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

ఆమె వెంట మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం,గుడిపాటి లక్ష్మీ నరసింహ,అద్దెల లింగారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి,సిపిఎం లడే రాములు,ఎరుపు నరసింహ, సాగర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న టీడీపీపార్టీలో మల్లన్న చేరాలని ఆకాంక్ష...

* టిటిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్



**మిర్యాలగూడ డివిజన్ మార్చి 02 (సాక్ష్యంన్యూస్)** తెలంగాణలో బీసీలని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించి ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు పాటు పడుతున్న తెలుగుదేశం పార్టీలో తీన్మార్ మల్లన్న ఇతర బీసీ నాయకులు అందరూ చేరి బిసి రాజ్యాధికారం సాధనకు తోడ్పాటు కావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పోగుల సైదులు గౌడ్ ఆకాంక్షించారు. దశాబ్దాల కాలం నుంచి బిసి రాజ్యాధికారం కోసం ఎంతమంది పోరాటా లు చేసిన రాజకీయంగా రెడ్డి , వెలమ వంటి అగ్రకులాల చేతిలో ఉన్నటువంటి పార్టీలో ఉండటంవల్ల బిసి రాజ్యాధి కారం సాధించలేకపోతున్నామన్నారు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఏర్పడిన తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించి బీసీల అభివృద్ధికి పాటుపడుతున్న తెలుగుదేశం పార్టీతోనే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు అందుకని అగ్రకుల పార్టీలో ఉన్న నాయకులు, బహిష్కృత నాయకులు, బీసీ నాయకులు అందరూ ఒక్కతాటిపైకి వచ్చి తెలుగుదేశం పార్టీ ద్వారా బీసీ రాజ్యాధికారం సాధించాలని ఆశభావం వ్యక్తం చేశారు.

## జర్నలిస్టు రఘు చిత్రపటానికి నివాళులర్పించిన మందకృష్ణ మాదిగ



**కోదాడ మార్చి 2 (సాక్ష్యం)** ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు జర్నలిస్టు పడిశాల రఘు మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పిఎస్ నాయకులు తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు పిడమర్తి గాంధీ, ఎంఎస్పి నాయకులు యలమర్తి రాము మాదిగ, చెరుకుపల్లి శ్రీకాంత్, కొండపల్లి ఆంజనేయులు, చీమ శేఖర్, ఏపూరి సత్యరాజు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, బెజవాడ శ్రావణ్, రావి స్నేహలత చౌదరి, లక్ష్మీనారాయణ, వడ్డేపల్లి కోటేష్, గుడిపాటి కనకయ్య, సునీల్ రత్నాకర్, మోసయ్య, సూరి, సైదులు పాల్గొన్నారు

## పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవ సందర్బంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు

**వేములపల్లి మార్చి02 సాక్ష్యం:** వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవ సందర్భంగ ఆదివారం ఉమ్మడి నల్గొండ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ఆలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ జాతర సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహిచుకోవడం యువత క్రీడల్లో రాణించేందుకు ఐక్యతను పెంపొందించుకునేందుకు క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. పోటీల ద్వారా క్రీడాకారులు ఐక్యత చాటాలన్నారు. పోటీలను మంచి వాతావరణంలో విజయవంతం చేయాలన్నారు. క్రీడాకారులకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు,బహుమతుల దాతలు, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# జాతీయ సమైక్యత శిబిరానికి తారా అధ్యాపకుడు



సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి కి చెందిన అర్థశాస్త్ర అధ్యాపకుడు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ జగదీశ్వర్ ఒరిస్సాలో జరిగే ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరానికి తెలంగాణ రాష్ట్రము తరపున పాల్గొని ఆరుగురు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెండానికి కాంటినెంట్ లీడర్ గా ఎంపిక కావడం జరిగింది అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారముతో ఒరిస్సా ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టరేట్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరానికి తెలంగాణ రాష్ట్రం నుండి ఆరుగురు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కలిగిన బృందము బయలుదేరుతుందని, ఈ బృందానికి కాంటినెంట్ లీడర్ గా తమ కళాశాలకు చెందిన NSS అధికారి డాక్టర్ జగదీశ్వర్ ఎంపిక కావడం జరిగిందని తెలిపినారు. ఈ ఎన్ ఎస్ ఎస్ జాతీయ సమైక్యత శిబిరము ఒరిస్సాలోని ,బరంపూర్ లోని, బరంపూర్ విశ్వవిద్యాలయంలో ఈనెల మూడవ తారీకు నుండి 9వ తారీకు వరకు జ జరుగుతుందని, అందులో దేశము నలుమూలల నుండి వివిధ రాష్ట్రాలు పాల్గొని ఆయా రాష్ట్రాల సంస్కృతి, వారసత్వాలను వ్యాప్తి చెందిస్తాయని తెలిపినారు. ఇందులో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను, బతకమ్మ, బోనాలు తెలంగాణ శివతాండవము వంటి వివిధ సంస్కృతిక కార్యక్రమాలను వాలంటీర్లు ప్రదర్శించి తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపును తీసుకొని వస్తారని తెలిపినారు. ఈ జాతీయ సమైక్యత శిబిరం యొక్క ప్రధాన లక్ష్యము వివిధ సంస్కృతి సాంప్రదాయాలు కలిగిన రాష్ట్రాలు సమైక్య భారత దేశాన్ని నిర్మించడమని తెలిపినారు.ఇటువంటి జాతీయ సమైక్యత శిబిరానికి తమ కళాశాల అధ్యాపకుడు ఎంపిక కావడం కళాశాలకే గర్వకారణమని, తాము కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకుగాను తమ అధ్యాపకునికి ఈ అవకాశాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యాసాగర్ అవకాశం ఇవ్వడం చాలా సంతోషకరమని తెలిపినారు.కళాశాల తరపున మరియు అధ్యాపక బృందము తరపున తమ అధ్యాపకునిని ఎంపిక చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యాసాగర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఒరిస్సాలోని బరంపూర్ లో జరిగే జాతీయ సమైక్యత శిబిరానికి తమ కళాశాల అధ్యాపకుడు ఎంపిక కావడం పట్ల అధ్యాపక బృందము మరియు విద్యార్థిని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# విదేశీ పర్యటనలు చేసినందుకు సీఐడీ అదనపు డీజీపీ సునీల్ కుమార్ సస్పెండ్



వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం నుండి సరైన అనుమతులు లేకుండా వివిధ దేశాలకు పలుమార్లు పర్యటించిన అప్పటి సీఐడీ మాజీ అదనపు డీజీపీ పీవీ సునీల్ కుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేయడం జరిగింది. 2024 ఫిబ్రవరి లో జార్జియా పర్యటనకు అనుమతి తీసుకుని ప్రభుత్వం ఇచ్చిన వివరాలను డివియేట్ చేసి దుబాయ్ లో సునీల్ కుమార్ పర్యటించారు. 2023 సెప్టెంబర్ 2వ తారీఖున ప్రభుత్వ అనుమతి లేకుండా రహస్యంగా ఎమిరేట్స్ విమానం EK 525 లో హైదరాబాద్ నుండి స్వీడన్ దేశం వెళ్లి 2023 సెప్టెంబర్ 11న ఎమిరేట్స్ విమానం EK 526 లో హైదరాబాద్ తిరిగివచ్చారు సునీల్ కుమార్ 2023 ఫిబ్రవరి 1న హైదరాబాద్ నుండి EK 525 విమానం లో దుబాయి మీదగా అమెరికా వెళ్లి 2023 ఫిబ్రవరి 28 న EK 524 విమానం లో అమెరికా నుండి హైదరాబాద్ కు దుబాయ్ మీదగా తిరిగి వచ్చారు. అయితే ఈ పర్యటనకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి తీసుకోలేదు. డిసెంబర్ 14 2022 నుండి డిసెంబర్ 19 2022 వరకు జార్జియా పర్యటనకు అనుమతి తీసుకుని దుబాయ్ లో పర్యటించారు. 2021 అక్టోబర్ 2న EK 525 విమానంలో హైదరాబాద్ నుండి దుబాయ్ వెళ్లి అక్టోబర్ 10 న EK 524 విమానంలో తిరిగి హైదరాబాద్ వచ్చారు. ఈ పర్యటనకు ప్రభుత్వ అనుమతి లేదు . 21 డిసెంబర్ 2019 నుండి 4 జనవరి 2020 వరకు అమెరికా లో పర్యటించేందుకు అనుమతి తీసుకుని అనుమతులకు విరుద్ధంగా యునైటెడ్ కింగ్డమ్ లో పర్యటించారు.ఇలా పలుమార్లు ప్రభుత్వ అనుమతులు ఉల్లగించి పలుమార్లు ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండా విదేశీ పర్యటనలు చేసిన నేపథ్యంలో సునీల్ కుమార్‌ను ప్రభుత్వం ఈరోజు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఏడాదిలో రూ. 11 కోట్ల విలువైన గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు



## నేడు ప్రశంస పత్రాలు అందుకోనున్న అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 02,(సాక్ష్యం న్యూస్), ఏడాదిలో రూ.11 కోట్ల విలువైన గంజాయిని పట్టుకొని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం ఎక్సైజ్ పోలీసులు రికార్డు సృష్టించారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మొత్తం ఎక్సైజ్ శాఖలు 2024 సంవత్సరంలో 6000 కేజీల గంజాయిని పట్టుకుంటే ఒక ఖమ్మం జిల్లాలోనే 2225 కేజీల గంజాయిని పట్టుకుని తమ సత్తా చాటారు.గంజాయి తోపాటు 16, 435 కేజీల బెల్లం, 500 కేజీల ఆలయం కూడా పట్టుకుని తమ రికార్డులను బ్రేక్ చేశారు.పనితీరు లో నైపుణ్యం కనపరచినటువంటి ఎక్సైజ్ యంత్రాంగానికి హైదరాబాదులోని ఎక్సైజ్ భవన్ లో ప్రతిభ కనబరిచిన వారికి నగదురివార్డులు ప్రశంసాపత్రాలను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి నేడు అందించనున్నారు. 2024 సంవత్సరం నుంచి ఫిబ్రవరి 25 వరకు 35 కేసుల్లో ఈ రికార్డులను ఖమ్మం జిల్లా ఎక్సైజ్ పోలీసులు సాధించారు.ఖమ్మం జిల్లాలో భద్రాచలం ,పాల్వంచ, అశ్వారావుపేట , కొత్తగూడెం, ఎక్సైజ్ పోలీసుల మొత్తం 35 కేసుల్లో భారీగా గంజాయిని బెల్లాన్ని పట్టుకోవడంతోపాటు 35 వాహనాల్లో 11 కార్లను స్వాధీనం చేసుకున్న ఘనత కూడా భద్రాచలం ఎక్సైజ్ పోలీసులకే దక్కింది. ఈ ఎక్సైజ్ పోలీసుల సేవలను గుర్తించి డైరెక్టర్ నేడు వారందరికీ ప్రశంసాపత్రాలను అందించనున్నారు. కానిస్టేబుల్ నుంచి అన్ని స్థాయిలో యంత్రాంగానికి ఈ క్యాష్ అవార్డులు ప్రశంస పత్రాలు అందించనున్నారు.



# కోర్ట్ ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినా ఫలితం శూన్యం

* తండాలలో గ్రూపు రాజకీయాలు
* భూమి ఆక్రమణ చేసుకొని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.
* భూ బాధితుడు లునవత్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 2 సాక్ష్యం న్యూస్: తండాలో కొందరు గ్రూపు రాజకీయాలు చేసుకుంటూ భూములను ఆక్రమణ చేస్తూ పంచాయతీల పేరుతో కాలయాపన చేస్తున్నారని భూ బాధితుడు లూనావత్ రెడ్డి అన్నారు... మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని లూనావత్ తండాలో జరుగుతున్న ఘటనను.. బాధితుడు రెడ్డి విలేకరులతో మాట్లాడారు.. సర్వేనెంబర్ 251/3/4 గల నా భూమి 30 గుంటలను లూనావత్ సుక్య నాయక్ అతని బంధువులు కబ్జా చేశారన్నారు.. గతంలో పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించిన సమస్యకు ఎలాంటి పరిష్కారం దొరకకపోవడంతో సివిల్ కోర్టును ఆశ్రయించడం జరిగిందని కోర్టు వారు ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వడంతో 30 గుంటల భూమిని జెసిబి సహాయంతో చేదును చేస్తుంటే సుక్య నాయక్ బంధువులు అడ్డుపడ్డారన్నారు. వెంటనే మరిపెడ సిఐ రాజ్ కుమార్, ఎస్సై సతీష్ కు ఫిర్యాదు చేశామని అన్నారు. అలాగే తాసిల్దార్ సైదులు ను కలిసి భూమి గురించి వివరంగా చెప్పామని తెలిపారన్నారు. 1992 లో సంవత్సరం నుండి మా పేరుతో పహాణీలు,పాత పట్టా పాస్ బుక్, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కొత్త పట్టా పాస్ బుక్ కూడా ఉందన్నారు.సుక్య నాయక్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని కేవలం భయభ్రాంతులకు గురి చేస్తూ భూమిని ఆక్రమించుకునే పనుల్లో ఉన్నారన్నారు..కావున అధికారులు న్యాయం చేయాలని కోరారు...ఈ కార్యక్రమంలో లూనావత్ బిక్షం, ఉమాపతి,యాకుబ్,మురళీకృష్ణ, సంతోష్,యాకుబ్,సాయి కుమార్, భద్రు,నరేష్,రూప్ల నాయక్ పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు



* విద్యార్థులకు పరీక్ష కార్డులు పెన్నులు పంపిణీ చేస్తున్న కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 2 సాక్ష్యం న్యూస్: నేను బ్రతికి ఉన్నంతకాలం మానుకోట జిల్లాకు సేవలు చేస్తూనే ఉంటానని కిసాన్ పరివార్ సంస్థ సీఈవో,రాజకీయవేత డాక్టర్ వివేక్ అన్నారు. ఆదివారం డోర్నకల్ మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల, కేజీబీవీ బాలికల పాఠశాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కిసాన్ పరివార్ సంస్థ మండల కోఆర్డినేటర్ తేజావత్ రామ్మూర్తి నాయక్,డిఎస్ఎఫ్ఐ భూక్యా శ్రీకాంత్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ ,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణలో భారీ వర్షానికి వరదలు ముందు మానుకోట జిల్లాలో ఉన్న ప్రాంతాలు ఏమిటో తెలియకపోయదని కానీ వరదలు వచ్చిన తర్వాత జిల్లాలోని వివిధ ప్రాంతాలను సందర్శించి భారీ వరదలు వచ్చినప్పుడు మహబూబాబాద్ జిల్లాలో సుమారు 30 లక్షలు రూపాయలు వరద బాధితుల కోసం ఖర్చుపెట్టానని ఆయన అన్నారు. వరద ప్రాంతాలను సందర్శించినప్పుడు నేను ఇది కేవలం 10 రోజులకో ,వారం రోజులకు కాదు కంఠంలో ఊపిరి ఉన్నంతకాలం సేవలు చేస్తూనే ఉంటానని, నేను చూసింది తక్కువ, చూడాల్సింది ఎక్కువ,చేసింది తక్కువ, చేయాల్సింది ఇంక ఎక్కువ ఉందని ఆ రోజే డిసైడ్ అయ్యి ఆ రోజు నుండి నాకు సమయం దొరికినప్పుడల్లా వారం 15 రోజులకు ఒకసారి కుటుంబ సభ్యులను వదిలేసి మానుకోట జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలతోపాటు వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నానని ఆయన అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగా అవకాశాలు తెచ్చుకోవాలని కొన్నిఆడారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న నా వంతు సహకారం చేస్తానని స్పష్టం చేశారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు త్వరలోనే కస్తూరి గాంధీ బాలికల పాఠశాల సమస్యలు పై జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ను కలిసి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ దాసరి స్వప్న , కేజీబీవీ, మైనార్టీ కళాశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,ఎల్హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గూగులోత్ భీమా నాయక్, కిసాన్ పరివార్ సంస్థ వివిధ మండలాల కోఆర్డినేటర్లు డోర్నకల్ మండల కో ఆర్డినేటర్ తేజావత్ రామ్మూర్తి, రంగన్న గౌడ్, విష్ణు నాయక్, శివ వర్మ, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సూర్య ప్రకాష్, మాలోత్ శాంతి కుమార్ ,శ్రీకాంత్, సోమన్న,గార్ల మండల నేతలు బాధవత్ యుగంధర్,భూక్యా శ్రీను, రాంసింగ్,రమేష్,సామాజిక ఉద్యమకారుడు తొడేటి శ్రీను,అజ్మీరా వెంకన్న, గంగావత్ శ్రీనివాస్,లక్ష్మణ్,బయ్యారం మండల డిఎస్ఎఫ్ఐ నేతలు బోడ నరేష్, బాణోత్ రాజేందర్, బోడా అనిల్, శేఖర్,దేవేందర్,వినయ్,చరణ్,తరుణ్,విష్ణు,పూర్ణేష్,రెడ్డి,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాను మావోయిస్టు రహిత జిల్లాగా మార్చడంలో కీలక మైలురాయి



ములుగు ప్రతినిధి మార్చి 2 (సాక్ష్యం న్యూస్) 25 ఏళ్ల తర్వాత ములుగు ఎస్పీ డాక్టర్ శబరిష్, పి ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్ ఎదురుగా నేషనల్ హైవే 163 జాతీయ ప్రధాన రహదారికి అడ్డుగా ఉన్న గేటును తొలగించి సామాన్య ప్రజలకు దారి సుగుమము చేసిన ఏటూరునాగారం పోలీసులు, 2001సంవత్సరములో ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ కి ఎదురుగా ఉన్న అప్పటి గత రహదారి వెంబడి ప్రజల వాహనాల రాకపోకలు జరుగుతుండేవి, ఇది రెక్కి చేసిన అప్పటి పీపుల్స్ వార్ గ్రూప్ నక్సల్స్ రెండు ట్రాక్టర్లలో డైరెక్షన్ మైన్స్ ఆమర్చి ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ కి ఎదురుగా పార్కింగ్ చేసి పోలీస్ స్టేషన్ ని ప్రేల్చి వేసే ప్రయత్నం చేశారు, ఈ ఘటనలో ఒక సాధారణ పౌరుడు మరియు ఒక ఫారెస్ట్ అధికారితో పాటు ముగ్గురు పోలీసులు మరణించడం జరిగింది. అప్పటి నుండి నేటి వరకు ఏటూరునాగారం పోలీసులు ఈ లాంటి మావోయిస్టు దాడులు పునరావృతం కాకుండా, పోలీస్ స్టేషన్ భద్రత చర్యలలో భాగంగా పోలీస్ స్టేషన్ ఎదురుగా నుండి వెళ్లే నేషనల్ హైవే 163 ప్రధాన రహదారి మూసివేసి వాహనాల రాకపోకలను ఐటిడిఏ .పిఓ.గెస్ట్ హౌస్ ఎదురుగా నుండి ఏటూరునాగారం వైపు మళ్లించడం జరుగుతుండేది.ఈ మధ్యకాలంలో జరిగిన వరుస పోలీస్ ఎదురుకాల్పులలో సిపిఐ మావోయిస్టు ముఖ్య నాయకులతో పాటు జే ఎం డబ్ల్యూ పిడివిజనల్ కమిటీకి చెందిన ఏటూరునాగారం - మహాదేవ ఏరియా కమిటీ చెందిన దళం మరియు ఎల్లందు - నర్సంపేట దళం పూర్తిగా తెలంగాణలో అంతరించుకపోయాయి. అంతేకాకుండా ములుగు పోలీస్ మావోయిస్టు కుటుంబ సభ్యుల కౌన్సిలింగ్. మావోయిస్టుల లొంగుబాటు కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేయడం వలన పెద్ద ఎత్తున సిపిఐ మావోయిస్టు సభ్యులు . నా యకులు లొంగిపోవడం జరుగుతుంది. ములుగు జిల్లా పోలీస్ మావోయిస్టు కార్యకలాపాల కట్టడికి అనేక చర్యలు తీసుకోవడం జరిగింది.ములుగు జిల్లాలో సిపిఐ మావోయిస్టు పార్టీ కదలికలు పూర్తిగా అంతరించిపోయినందున సామాన్య ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని 25 ఏండ్ల తరువాత ఏటూరునాగారం పోలీసులు జాతీయ రహదారికి అడ్డుగా ఉన్న గేట్లు తెరచి ప్రజల వారి వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా పునఃప్రారంబించడం జరిగింది. మావోయిస్టు రహిత జిల్లాగా ములుగును మార్చడం కోసం ములుగు పోలీస్ అహర్నిశలు కృషి చేస్తుందని, ప్రజల రక్షణ ధ్యేయంగా మరియు శాంతి భద్రతల అదుపులో ములుగు పోలీస్ ఎల్లపుడు సిద్ధంగా ఉంటుంది అని ములుగు ఎస్పీ తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న మూగ జీవాలు పట్టివేత.

* కంటైనర్ 2 లు పట్టివేత
* 65పశువులు రాంపూర్ గోశాలకు తరలింపు
* 6 పశువుల వ్యాపారులపై కేసు నమోదు ఎస్ఐ తాజుద్దీన్




ములుగు ప్రతినిధి మార్చి 2 (సాక్ష్యం న్యూస్) ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో అటవీ శాఖ కార్యాలయం చెక్ పోస్ట్ వద్ద ఆదివారం తెల్లవారు జామున ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి .ఐ పి ఎస్.ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా. చర్ల నుండి హైదరాబాద్ కు అక్రమంగా పశువులు తరలిస్తున్న కంటైనర్. 2 వాహనాలను ఆపి తనిఖీ చేయగా ఎలాంటి రహదారి . కొనుగోలు అనుమతులు లేకుండా మూగ జీవాలు. పశువులు ఒకదానిపై ఒకటి కిక్కిరిసి కట్టివేసి మూగజీవాలకు ఆహారం (.మేత) తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 65 పశువులను చిత్రహింసలకు గురిచేస్తూ తరలిస్తుండడంతో పట్టుకున్నారు. లారీ డ్రైవర్. క్లీనర్. ఎండి ఈసా.మారపాక రాజు .ఎండి అజిత్ అలీ ఖాన్.జియాముద్దీన్. లకావత్ బాలరాజు. సాంబశివుడు. 6 ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా. ఏటూర్ నాగారంకు చెందిన ఎండి ఈసా చర్ల ప్రాంతం చుట్టుపక్కల గ్రామాల వద్ద పశువులను కొనుగోలు చేసి. వాహనాలలో హైదరాబాద్ తరలించి అమ్మకాలు జరుపుతూ లాభాలు అర్జిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు .పశువులను వెటర్నరీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి రాంపూర్ గోశాలకు గోశాలకు తరలించడం జరిగింది. అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తే ఊరుకునేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు

* ప్రధాని మోదీ చొరవతోనే వరంగల్‌కు విమానాశ్రయం
* కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, కిషన్‌రెడ్డి
* 'యోజన కేంద్ర బడ్జెట్ 2025-26' మ్యాగజైన్‌ను ఆవిష్కరిస్తున్నకేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, కిషన్‌రెడ్డి



హైదరాబాద్: తెలంగాణను ఏవియేషన్ హబ్‌గా చేయాలన్న ఆలోచన ఉందని.. తద్వారా ఏరోస్పేస్ తయారీ రంగంలో యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు లభిస్తాయని పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 'ప్రస్తుతం విదేశాల్లో విమానాలు తయారవుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ విమానాల తయారీ రంగాన్ని దేశానికి తీసుకురావాలని గట్టిగా కృషి చేస్తున్నారు. ఈ రంగాన్ని హైదరాబాద్‌కు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాం. ప్రధాని జోక్యం చేసుకోవడంతోనే వరంగల్‌కు విమానాశ్రయం వచ్చింది. స్వాతంత్ర్యానికి పూర్వమే ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్టుగా వరంగల్‌కు గుర్తింపు ఉంది. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే వరంగల్ అన్నిరంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుంది. ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. రాష్ట్ర ప్రభుత్వం వీలయినంత త్వరగా భూసేకరణ పూర్తిచేసి, స్థలాన్ని కేంద్రానికి అప్పగిస్తే రెండున్నరేళ్లలో వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పూర్తిచేస్తాం'' అని రామ్మోహన్‌నాయుడు, కిషన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల సముదాయం (సీజీవో)లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడారు. అంతకుముందు వారు 'యోజన కేంద్ర బడ్జెట్ 2025-26' మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ.. ''వరంగల్‌లో విమానాశ్రయం ఉండాలన్నది ప్రజల చిరకాల కోరిక. 1981 వరకు ఇక్కడ ఉన్న విమానాశ్రయంలో ఏదో రకంగా రాకపోకలు జరిగేవి. హైదరాబాద్‌లోనే అన్ని రంగాలు కేంద్రీకృతం కావడంతో క్రమంగా వరంగల్‌లో డిమాండ్ తగ్గింది. ప్రజల్లో మాత్రం విమానాశ్రయం డిమాండ్ బలంగా ఉంది. 8 నెలల క్రితం నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు మా నాయకుడు చంద్రబాబు మార్గదర్శకత్వం చేశారు. మంత్రిగా ఆంధ్రప్రదేశ్‌కు ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తారో.. తెలంగాణ అభివృద్ధికీ అదేరీతిలో పనిచేయాలని స్పష్టం చేశారు. మామునూరులో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)కి 696 ఎకరాల స్థలం ఉంది. ఇప్పుడున్న స్థలంలో ఉన్న రెండు రన్‌వేలు ఉపయోగించుకోలేని స్థితిలో ఉన్నాయి. రన్‌వే పొడవు 1,800 మీటర్లు ఉంది. ఎయిర్‌బస్ లాంటి విమానాలు నడపాలంటే సుమారు 2,800 మీటర్ల రన్‌వే ఉండాలి. దీనికి అదనంగా భూమి కావాలి. ఎప్పటినుంచో ఏఏఐ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతోంది. అదనంగా 280 ఎకరాలు సేకరించాలని కేంద్రం నుంచి ప్రయత్నాలు జరిగాయి. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు 150 కి.మీ. లోపు మరో ఎయిర్‌పోర్టు నిర్మించరాదన్న నిబంధన ఉండేది. దీనికి సవరణ చేస్తూ ఎన్‌వోసీ తీసుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ భూసేకరణకు ఉత్తర్వులు జారీచేసింది. వరంగల్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది. భూసేకరణ ప్రక్రియ పూర్తిచేసి ఏఏఐకి అప్పజెబితే మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా ఎయిర్‌బస్సు విమానాలు నడిపే విధంగా నిర్మిస్తాం. వరంగల్ చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా టెర్మినల్ భవనాన్ని ఏర్పాటు చేస్తాం. భద్రాద్రి కొత్తగూడెంలో కూడా చూపిన రెండో స్థలంలో ఏఏఐ ఫీజిబులిటీ పరీక్షలు జరిపింది. తెలంగాణను అన్నిరకాలుగా అభివృద్ధి చేయాలనేది కేంద్రం ఆలోచన. ఒక వారధిలాగా కిషన్‌రెడ్డి పనిచేస్తున్నారు. నేను తెలుగుదేశంలో పార్టీ ఉన్నాను. మాకు జన్మనిచ్చిన స్థానం తెలంగాణ. అలాంటి రాష్ట్రానికి ఎంతో రుణపడి ఉన్నాం. పౌరవిమానయాన మంత్రిగా ఈ ప్రాంతం రుణం తీర్చుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. ఎయిర్‌పోర్టును ఎవరు తీసుకొచ్చారనేది రాజకీయం చేయకుండా ముందుకు వెళ్లాలి'' అని రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు.

## యునెస్కోకు ప్రధాని హామీ..-కిషన్‌రెడ్డి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ''వరంగల్‌లోని రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు కోసం అక్కడ విమానాశ్రయం ఉందా అని సంబంధిత ప్రతినిధులు అప్పట్లో అడిగారు. ఎయిర్‌పోర్టు లేదని మొదటిరౌండ్‌లో పక్కన పెట్టారు. రెండోరౌండ్‌లో ప్రధాని చొరవ తీసుకుని.. కచ్చితంగా వరంగల్‌లో విమానాశ్రయాన్ని ఏర్పాటు చేస్తామని యునెస్కోకు లిఖితపూర్వక హామీఇచ్చారు. చారిత్రక వరంగల్‌లో ఎయిర్‌పోర్టు కోసం అనేక సంవత్సరాలుగా ఉద్యమాలు జరిగాయి. ఈ విషయంలో కేంద్రం చాలాకాలంగా రాష్ట్ర ప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతోంది. గత ప్రభుత్వ హయాంలోనూ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్రం సిద్ధంగా ఉందని నాటి కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రకటించారు. లోక్‌సభ, శాసనసభల్లో చర్చలు జరిగాయి. మోదీ నాయకత్వంలో రామ్మోహన్‌నాయుడు మామునూరులో బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు నిర్ణయం తీసుకున్నారు. వరంగల్‌కు ఎయిర్‌పోర్టును కేంద్రం ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది'' అని పేర్కొన్నారు.



# ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా జైత్రయాత్ర

## కివీస్‌పై టీమిండియా సూపర్ విక్టరీ

## 44 పరుగుల తేడాతో భారత్ విజయం

## రఫ్ఫాడించిన వరుణ్ చక్రవర్తీ

**2025 ఛాంపియన్స్ ట్రోఫీ లీగ్ దశను టీమ్ఇండియా ఓటమి లేకుండా ముగించింది. ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 44 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 250 పరుగుల లక్ష్య ఛేదనలో కివీస్ 45.3 ఓవర్లలో 205 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో టీమ్ఇండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి 5 వికెట్లతో కివీస్ పతనాన్ని శాసించాడు. వన్డేల్లో ఒకే మ్యాచ్‌లో 5 వికెట్లు తీయడం వరుణ్ చక్రవర్తికి ఇదే తొలిసారి కావడం విశేషం.వరుణ్ స్పిన్ ఉచ్చులో చిక్కిన కివీస్ బ్యాటర్లు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. విల్ యంగ్, గ్లెన్ ఫిలిప్స్, బ్రేస్‌వెల్, శాంట్నర్, హెన్రీని పెవిలియన్ చేర్చి టీమ్ఇండియా విజయంలో కీలక పాత్ర పోషిచాడు. ముఖ్యంగా 45వ ఓవర్‌లో కేవలం మూడు బంతుల వ్యవధిలో షాంట్నర్ (28), మ్యాట్ హెన్రీ(2)లను ఔట్ చేయడం విశేషం.**

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. గ్రూప్ స్టేజ్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా సెమీఫైనల్ కు చేరుకుంది. గ్రూప్ 'ఎ'లో భాగంగా న్యూజిలాండ్ తో జరిగిన పోరులో భారత్ 44 పరుగుల తేడాతో విజయాన్ని అందుకుంది. దాంతో గ్రూప్ 'ఎ' విన్నర్ హోదాలో భారత్ సెమీస్‌లోకి అడుగు పెట్టింది. 250 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన న్యూజిలాండ్ 45.3 ఓవర్లలో 205 పరుగులకు ఆలౌటైంది. వరుణ్ చక్రవర్తి 5 వికెట్లతో మెరిశాడు. కుల్దీప్ యాదవ్ కు 2 వికెట్లు లభించాయి. కేన్ విలియమ్సన్ (120 బంతుల్లో 81బీ 7 ఫోర్లు) ఒంటరి పోరాటం చేశాడు. అయినా భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో కివీస్ ఓటమి అంచున నిలిచింది. సులభమైన లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన న్యూజిలాండ్ ను భారత బౌలర్లు ముప్పుతిప్పలు పెట్టారు. ముఖ్యంగా స్పిన్నర్లు. భారత్ 10వికెట్లు తీస్తే.. అందులో స్పిన్నర్ల వాటా 9. పేసర్ కు ఒక్క వికెట్ మాత్రమే లభించింది. కేన్ విలియమ్సన్ మినహా మిగిలిన బ్యాటర్లు





భారత స్పిన్నర్లను ఎదుర్కొనడంలో తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. డారిల్ మిచెల్(17)ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. టామ్ లాథమ్(14)ను జడేజా పెవిలియన్ చేర్చాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు కేన్ విలియమ్సన్ పరుగులు రాబట్టాడు. 77 బంతుల్లో అతను హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. గ్లేన్ ఫిలిప్స్, మైకేల్ బ్రేస్‌వెల్‌లను వరుస ఓవర్లలో ఎల్బీగా వరుణ్ చక్రవర్తి ఔట్ చేశాడు. మైకేల్ బ్రేస్‌వెల్ రివ్యూ తీసుకోకుండా మూల్యం చెల్లించుకున్నాడు. రిప్లేలో బంతి వికెట్లను మిస్సైనట్లు తేలింది. సెంచరీ దిశగా సాగిన కేన్ మామను అక్షర్ పటేల్ కీపర్ క్యాచ్‌గా ఔట్ చేసి భారత విజయాన్ని ఖాయం చేశాడు. మిచెల్ సాంట్నర్ పోరాడినా.. అతన్ని క్లీన్ బౌల్డ్ చేసిన వరుణ్ చక్రవర్తీ.. అదే ఓవర్‌లో మ్యాట్ హెన్రీ క్యాచ్ ఔట్ చేసి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. వన్డేల్లో వరుణ్ చక్రవర్తికి ఇదే తొలి ఐదు వికెట్ల ఘనత. ఆఖరి వికెట్‌గా విల్ ఓరూర్కీని కుల్దీప్ యాదవ్ ఔట్ చేసి భారత విజయలాంఛన్నా పూర్తి చేశాడు. లక్ష్యచేధనలో న్యూజిలాండ్‌కు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే రచిన్ రవీంద్ర(6)ను అక్షర్ పటేల్ స్టన్నింగ్ క్యాచ్‌తో హార్దిక్ పాండ్యా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన కేన్ మామతో కలిసి విల్ యంగ్ ఆచితూచి ఆడాడు. దాంతో పవర్ ప్లేలో కివీస్ వికెట్ నష్టానికి 44 పరుగులు చేసింది. పవర్ ప్లే ముగిసిన వెంటనే రోహిత్ శర్మ స్పిన్నర్లను బరిలోకి దించి న్యూజిలాండ్‌ను దెబ్బతీసాడు. విల్ యంగ్(22)ను వరుణ్ చక్రవర్తీ క్లీన్ బౌల్డ్ చేయగా.. ఆ మరుసటి బంతికే డారిల్ మిచెల్ ఇచ్చిన క్యాచ్‌ను కేఎల్ రాహుల్ వదిలేసాడు. దాంతో కేన్ విలియమ్సన్‌తో కలిసి అతను మూడో వికెట్‌కు 44 పరుగులు జోడించాడు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన భారత్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 249 పరుగులు చేసింది. న్యూజిలాండ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాటు ఫీల్డర్లు మెరుపు క్యాచ్ లు పట్టడంతో టీమిండియా భారీ స్కోరు సాధించలేకపోయింది. శ్రేయస్ అయ్యర్ (98 బంతుల్లో 79బీ 4 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. చివర్లో హార్దిక్ పాండ్యా (45 బంతుల్లో 45బీ 4 ఫోర్లు, 2 సిక్స్) ధాటిగా ఆడటంతో భారత్ కు ఆ స్కోరు సాధ్యమైంది. అక్షర్ పటేల్ (61 బంతుల్లో 42బీ 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ 5 వికెట్లతో మెరిశాడు. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన భారత బ్యాటర్లను కివీస్ పేసర్లు కట్టడి చేశారు. మ్యాట్ హెన్రీ, కైల్ జెమీసన్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ పై శతకం బాదిన శుబ్ మన్ గిల్ (2)ను హెన్రీ ఎల్బీగా అవుట్ చేశాడు. ఫోర్, సిక్సర్ తో టచ్ లో కనిపించిన రోహిత్ శర్మ (15)ను షార్ట్ బాల్ తో జెమీసన్ అవుట్ చేశాడు. గత మ్యాచ్ లో సెంచరీ చేసిన విరాట్ కోహ్లీ (12).. గ్లెన్ ఫిలిప్స్ పట్టిన అద్భుత క్యాచ్ కు పెవిలియన్ కు చేరాడు. దాంతో భారత్ 30 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.ఈ దశలో శ్రేయస్ అయ్యర్ జట్టును ఆదుకున్నాడు. అక్షర్ పటేల్ తో కలిసి జట్టును ముందుకు నడిపించాడు. వీరిద్దరు ఆచితూచి ఆడుతూ పరుగులు సాధించారు. దాంతో స్కోరు బోర్డు నెమ్మదిగా సాగింది. వీరిద్దరు క్రీజులో కుదురుకున్నాక ధాటిగా ఆడటం మొదలు పెట్టారు. అయితే కీలక సమయంలో అక్షర్ పటేల్ అవుటయ్యాడు. వీరిద్దరు నాలుగో వికెట్ కు 98 పరుగులు జోడించారు. అనంతరం కేఎల్ రాహుల్ (23)తో కలిసి శ్రేయస్ అయ్యర్ స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. అయితే వీరిద్దరు వెంట వెంటనే అవుటయ్యారు. చివర్లో హార్దిక్ పాండ్యా మెరుపులు మెరిపించాడు. కైల్ జెమీసన్ వేసిన 49వ ఓవర్లో 4, 4, 6 బాదాడు. అయితే చివరి ఓవర్లో అవుటవ్వడంతో భారత్ అనుకున్న రీతిలో ఇన్నింగ్స్ ను ముగించలేకపోయింది. గ్రూప్ 'ఎ' టాపర్ గా నిలిచిన భారత్.. సెమీస్ లో ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఇదే గ్రౌండ్ లో మార్చి 4న జరిగే సెమీస్ పోరులో ఆస్ట్రేలియాతో భారత్ తలపడుతుంది. మార్చి 5న లాహోర్ వేదికగా జరిగే మరో సెమీస్ పోరులో సౌతాఫ్రికాతో న్యూజిలాండ్ ఆడనుంది. ఫైనల్ మార్చి 9 (ఆదివారం) జరగనుంది.

## రోహిత్ శర్మకు అండగా అమిత్ మిశ్రా

**టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు మాజీ క్రికెటర్ అమిత్ మిశ్రా అండగా నిలిచాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆఖరి మ్యాచ్ నుంచి తప్పుకోవడం రోహిత్ శర్మ పీఆర్ స్టంట్ ఏ మాత్రం కాదని స్పష్టం చేశాడు. రోహిత్ శర్మ అలాంటోడు కాదని పేర్కొన్నాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బ్యాటర్‌గా.. కెప్టెన్‌గా దారుణంగా విఫలమైన రోహిత్ శర్మ.. ఆఖరి టెస్ట్ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. అయితే కొందరు ఇది రోహిత్ శర్మ పీఆర్ స్టంట్ అని విమర్శించారు.తాజాగా ఈ విమర్శలపై స్పందించిన అమిత్ శర్మ.. పీఆర్ కోసం రోహిత్ శర్మ ఇలాంటి చిల్లర పనులు చేయడని స్పష్టం చేశాడు.**

ప్రస్తుతం రోహిత్ శర్మను భర్తీ చేసే ఆటగాడు ఎవరో చెప్పాలని ప్రశ్నించాడు. 'అది ఏ మాత్రం పీఆర్ స్టంట్ కాదని నాకు అనిపిస్తోంది. అతని స్వభావం అలాంటిది కాదు. వ్యక్తిగతంగా అతను నాకు బాగా తెలుసు. పీఆర్ కోసం ఇలాంటి పనులు చేసే వ్యక్తి అతను ఏ మాత్రం కాదు.ప్రస్తుతం టెస్ట్‌ల్లో అతన్ని భర్తీ చేసే ఆటగాడు ఎవరో చెప్పండి? అతనిలా ఒత్తిడిని తట్టుకునే ఆటగాడు ఉన్నాడా? అతను ఇబ్బంది పడుతున్న విషయం వాస్తవమే. కానీ అతనిలా ఒత్తిడిని తట్టుకునే ఆటగాడు ఎవరో చెప్పండి? కుర్రాళ్లకు అండగా ఉండటం ఖచ్చితంగా మంచి విషయమే. అతను అదే చేశాడు. ఆస్ట్రేలియా తుది జట్టును తప్పుకున్న ఒక్క కెప్టెన్ పేరు చెప్పండి?'అని విమర్శకులను అమిత్ మిశ్రా ప్రశ్నించాడు.గతేడాది టెస్ట్‌ల్లో రోహిత్ శర్మ దారుణంగా విఫలమయ్యాడు. 15 ఇన్నింగ్స్‌ల్లో అతను 10.93 సగటుతో 164 పరుగులే చేశాడు. ఈ క్రమంలోనే అతన్ని టెస్ట్ టీమ్ నుంచి తప్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ కూడా చేరలేదు. ఈ ఏడాది ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టులో రోహిత్ శర్మ ఉంటాడా? లేదా? అనేదానిపై క్లారిటీ లేదు.



## రంజీ విజేత విదర్భనే..

### విదర్భ, కేరళ మధ్య ఫైనల్ మ్యాచ్ డ్రా.. రన్నరప్‌తో సరిపెట్టుకొన్న కేరళ

2025 రంజీ ట్రోఫీ టైటిల్ విదర్భ కైవసం చేసుకుంది. విదర్భ- కేరళ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆదివారం డ్రాగా ముగిసింది. అయితే ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో విదర్భ 37 పరుగుల ఆధిక్యం సాధించడం వల్ల విజేతగా నిలిచింది. దీంతో తొలిసారి ఫైనల్ చేరిన కేరళ రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కాగా, విదర్భకు ఇది మూడో రంజీ టైటిల్. ఆ జట్టు ఇప్పటికే 2017-18, 2018-19 సీజన్ల విజేతగా నిలిచింది. తాజా విజయంతో విదర్భ ఖాతాలో మూడో రంజీ టైటిల్ చేరింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన విదర్భ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 379 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కేరళ తొలి ఇన్నింగ్స్‌లో 342 పరుగులు చేసింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌కు దిగిన విదర్భ 9 వికెట్ల నష్టానికి 375 పరుగులు చేసింది. ఐదో రోజు వరకు మూడు ఇన్నింగ్స్‌లు మాత్రమే జరగడంతో.. తొలి ఇన్నింగ్స్‌లో కేరళ కంటే ఎక్కువ రన్స్ చేసిన విదర్భను ఛాంపియన్‌గా ప్రకటించారు. దీంతో విదర్భ కెప్టెన్ అక్షయ్ వాడేకర్ ట్రోఫీని అందుకున్నాడు. గత 7 ఏళ్లలో విదర్భ మూడో సారి రంజీ ఛాంపియన్‌గా నిలవడం విశేషం. ఇక కేరళ కెప్టెన్ సచిన్ బెబీ రన్నరప్ ట్రోఫీని అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో ఎంతో అద్భుతంగా ఆడిన సచిన్ బెబీ 98 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అవుట్ అయ్యాడు. సెంచరీకి కేవలం 2 పరుగుల దూరంలో అవుట్ అయ్యాడు.





## చరిత్ర సృష్టించిన మ్యాట్ హెన్రీ..

న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ చరిత్ర సృష్టించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో భారత జట్టుపై ఐదు వికెట్ల ఘనతను అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటి వరకు ఏ బౌలర్ కూడా ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియాపై ఐదు వికెట్ల ఘనత సాధించలేదు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఆదివారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో మ్యాట్ హెన్రీ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో మ్యాట్ హెన్రీ(5/42) ఐదు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 249 పరుగులు చేసింది. శ్రేయస్ అయ్యర్(98 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 79) హాఫ్ సెంచరీతో రాణించగా.. అక్షర్ పటేల్(61 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 42), హార్దిక్ పాండ్యా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 45) కీలక ఇన్నింగ్స్ ఆడారు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ(5/42) ఐదు వికెట్లతో పాటు.. కైల్ జెమీసన్, విల్ రూర్కీ, మిచెల్ సాంట్నర్, రచిన్ రవీంద్ర తలో వికెట్ తీసారు.టీమిండియా ఇన్నింగ్స్ ఆరంభంలోనే శుభ్‌మన్ గిల్ వికెట్ తీసిన మ్యాట్ హెన్రీ.. ఆ కాసేపటికే గ్లేన్ ఫిలిప్స్ స్టన్నింగ్ క్యాచ్‌తో విరాట్ కోహ్లీని పెవిలియన్ చేర్చాడు. చివర్లో నిలకడగా ఆడుతున్న రవీంద్ర జడేజాను కేన్ విలియమ్సన్ స్టన్నింగ్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చిన మ్యాట్ హెన్రీ.. ఆఖరి ఓవర్‌లో దూకుడుగా ఆడుతున్న హార్దిక్ పాండ్యాతో పాటు మహమ్మద్ షమీని ఔట్ చేసి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు.

## కోహ్లీని అధిగమించిన శ్రేయస్ అయ్యర్..

టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ మరోసారి తనకొచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. ప్రస్తుతం ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్ లోనూ కష్టాల్లోకి వెళ్లిన తన జట్టును కాపాడుకున్నాడు. ఒత్తిడి పరిస్థితుల్లో క్రీజలోకి వచ్చిన అతడు ధనాధన్ ఇన్నింగ్స్ తో అదరగొట్టాడు. జట్టు 30/3 కష్టాల్లోకి వెళ్లిన సమయంలో.. 98 బంతుల్లో 7 ఫోర్లు 2 సిక్స్ లతో 79 పరుగులు అర్ధ శతకం నమోదు చేశాడు. ఈ ఇన్నింగ్స్ తో తాను బెస్ట్ మిడిలార్డర్ బ్యాటర్ అని మరోసారి నిరూపించాడు.ఇప్పుడే కాదు గతంలో న్యూజిలాండ్ పై అయ్యర్ కు మంచి రికార్డ్ ఉంది. 2023 వన్డే వరల్డ్ కప్ సెమీఫైనల్ లోనూ న్యూజిలాండ్ పై శ్రేయస్ 100 సెంచరీ సాధించాడు. 103(107), 52(57), 62(63), 80(76), 49(59), 33(29) - 2023 వన్డే వరల్డ్ కప్, 105(70) - 2023 వరల్డ్ సెమీఫైనల్, 79(98) - 2025 ఛాంపియన్స్ ట్రోఫీ... స్కోర్లు చేశాడు అయ్యర్. మొత్తంగా నాలుగు అర్ధ శతకాలు, రెండు శతకాలు కొట్టాడు. ఇంకా చెప్పాలంటే ఈ మిడిలార్డర్ బ్యాటర్ న్యూజిలాండ్ పై 8 వన్డేల్లో 70.37 సగటుతో 563 పరుగులు చేశాడు. నెం.4 స్థానంలో బ్యాటింగ్ కు దిగిన ప్రతీసారి నిలకడగా రాణిస్తున్నాడు అయ్యర్. అలా ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీ నెం.4లో భారత్ తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరును (79) నమోదు చేశాడు. గత 11 వన్డే ఇన్నింగ్స్ లో నెం.4లో అయ్యర్ స్కోర్లు 82(56), 77(87), 128లి(94), 105(70), 4(3), 59(36), 44(47), 78(64), 15(17), 56(67), 79(98)గా ఉన్నాయి.అయ్యర్.. నెం.4 స్థానంలో కోహ్లీ రికార్డును బ్రేక్ చేశాడు. ఆ స్థానంలో విరాట్ 15 సార్లు హాఫ్ సెంచరీలు చేస్తే.. అయ్యర్ 16 సార్లు బాదాడు. తద్వారా జోరూట్, బ్రియాన్ లారా రికార్డును సమం చేశాడు. ఈ జాబితాలో రాస్ టేలర్ (65 హాఫ్ సెంచరీలు) అగ్రస్థానంలో ఉన్నాడు.ఐసీసీ టోర్నమెంట్స్ లోనూ శ్రేయస్ అయ్యర్ నిలకడగా రాణిస్తున్నాడు. ఐసీసీ ఈవెంట్స్లో అతడు మొత్తం 14 ఇన్నింగ్స్ లో 61.81 యావరేజ్, 104.78 స్ట్రైక్ రేట్ తో 680 పరుగులు చేశాడు. అందులో 2 శతకాలు, 5 అర్ధ శతకాలు ఉన్నాయి. గత ఎనిమిది ఇన్నింగ్స్ లో 78.85 సగటు, 111.3 స్ట్రైక్ రేట్ తో 552 పరుగులు చేశాడు. 88(56), 77(87), 128లి(94), 105(70), 4(3), 15(17), 56(67), 79(98) స్కోర్లుగా ఉన్నాయి.





## W/O అనిర్వేశ్ ట్రైలర్ లాంచ్ చేసిన హీరో శివాజీ

రాంప్రసాద్, జెమినీ సురేష్, కిరీటి, సాయి ప్రసన్న, సాయికిరణ్, నాజియా ఖాన్ నటించిన సినిమా W/O ఆనిర్వేశ్ గంగా సప్తశిఖర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో జబర్దస్త్ రాంప్రసాద్ ప్రధాన పాత్రలో నటించగా, గజేంద్ర ప్రొడక్షన్స్ పతాకం పై వెంకటేశ్వర్లు, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలుగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రముఖ హీరో శివాజీ ఈ చిత్రం ట్రైలర్ను విడుదల చేశారు.ట్రైలర్ను బట్టి చూస్తుంటే రాంప్రసాద్ విభిన్నమైనటువంటి పాత్రలో నటించి కామెడీకి భిన్నంగా సస్పెన్స్ థ్రిల్లర్ లో ఈ చిత్రం ఉన్నట్టు ట్రైలర్ ద్వారా అనిపిస్తుందని కచ్చితంగా మంచి హిట్ అవుతుందని దీన్ని జనాలు గుర్తుంచుకుంటారని కొనియాడారు హీరో శివాజీ. నిర్మాత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ చిత్రం చాలా అద్భుతంగా వచ్చింది మార్చి ఏడో తారీఖున చిత్రం రిలీజ్ కి సిద్ధమైందని అన్నారు.
దర్శకుడు గంగ సప్తశిఖర మాట్లాడుతూ జబర్దస్త్ రాంప్రసాద్ వంటి వ్యక్తితో క్రైమ్ థ్రిల్లర్ చేయించడం చాలెంజింగ్ గా అనిపించిందని, ఈ సినిమా ఇంత అద్భుతంగా రావడానికి గల కారణం కెమెరామెన్ వి ఆర్ కె నాయుడు, మ్యూజిక్ డైరెక్టర్ షణ్ముఖ మరియు మా చిత్రంలో నటించినటువంటి తారాగణం వలన ఈ చిత్రం అద్భుతంగా వచ్చిందని కొనియాడారు. మార్చి ఏడో తారీఖున ఎస్ కే ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం విడుదలవుతుంది.

## "దిల్ రూబా" సినిమా స్టోరీ లైన్ ఊహించి చెబితే బైక్ గిఫ్ట్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "దిల్ రూబా" నుంచి ఓ కాంటెస్ట్ అనౌన్స్ చేశారు హీరో కిరణ్ అబ్బవరం. "దిల్ రూబా" స్టోరీ లైన్ ఊహించి చెప్పిన వాళ్లకు ఈ సినిమాలో హీరో నడిపిన బైక్ గిఫ్ట్ గా అందించబోతున్నారు. "దిల్ రూబా" ప్రీ రిలీజ్ ఈవెంట్ లో విజేతకు బైక్ అందించడంతో పాటు సినిమా ఫస్ట్ డే ఫస్ట్ షో అదే బైక్ మీద సినిమా చూసేందుకు కిరణ్ అబ్బవరం వెళ్తారు. ఇప్పటిదాకా రిలీజ్ చేసిన కంటెంట్, సాంగ్స్, ప్రెస్ మీట్స్ లో టీమ్ చెప్పిన డీటెయిల్స్ తో "దిల్ రూబా" స్టోరీ లైన్ గెస్ చేసిన ఎవరైనా ఈ స్పెషల్లీ డిజైన్డ్ బైక్ సొంతం చేసుకోవచ్చు.

## స్వయంభు లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో వైభవంగా ప్రారంభమైన సోనుది ఫిల్మ్ ఫ్యాక్టరీ ప్రొడక్షన్ no1.

సోనుది ఫిల్మ్స్ ఫ్యాక్టరీ పతాకంపై ఆశిష్ గాంధీ, మానస రాధాకృష్ణన్ జంటగా నటిస్తున్న చిత్రం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్ క్లాప్ కొట్టగా తొలి షాట్ ను దేవుని పటాలపై చిత్రీకరణ జరిగింది.



దర్శకులు వీరశంకర్, నవీన్ మేడారం,తనికెళ్ల భరణి చిత్ర దర్శక ద్వయం కిట్టి కిరణ్, లక్ష్మీ చైతన్య లకు స్క్రిప్ట్ ను అందించారు. ప్రొడ్యూసర్ ప్రసన్న కుమార్ టి, వంశీ కెమెరా స్విచ్చాన్ చేశారు. సినిమా ఓపెనింగ్ తర్వాత విలేకరుల సమావేశంలో నిర్మాత ఆర్ యు రెడ్డి మాట్లాడుతూ– మా బ్యానర్ నుండి వస్తున్న ఈ చిత్రాన్ని నూతన దర్శకులతో మంచి కథతో సినిమా షూటింగ్ ను మార్చి 6 నుండి తొలి షెడ్యూల్ ను ఊటి లో ప్రారంభిస్తున్నాం. తొలి షెడ్యూల్ తర్వాత రెండో షెడ్యూల్ ను హైదరాబాద్ లో ప్లాన్ చేశాం. మా సోనుధి నుండి ఏడాదికి కొన్ని సినిమాలు విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. సమాజం మాకు అండగా ఉండి ఎంతో ఇచ్చింది. మా వంతుగా మేము కూడా సమాజానికి మేలు చేసే మంచి సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాం. మా నటీనటులు, టెక్నీషియన్స్ కి అభినందనలు అన్నారు. హీరోయిన్ మానస మాట్లాడుతూ ఈ సినిమా నాకు ఎంతో స్పెషల్. డైరెక్టర్స్ చాలా టాలెంట్ ఉన్నవారు అన్నారు. దర్శకులు కిట్టి కిరణ్, లక్ష్మీ చైతన్యలు మాట్లాడుతూ– మా టాలెంట్ ను నిరూపించుకునే అవకాశం కల్పించిన నిర్మాత ఆర్ యు రెడ్డి గారికి కృతజ్ఞతలు. సినిమాను గొప్పగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిగ్ బాస్ ఫేమ్ శుభశ్రీ, సంధ్య జానక్, కెమెరా మెన్ జోషి తదితరులు పాల్గొన్నారు.




## ఒకరోజు ముందుగానే నవ్వులు పంచనున్న 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం

### మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలవుతున్న 'మ్యాడ్ స్క్వేర్'

బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్' కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కేవలం ప్రకటన తోనే ఈ సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఇక ఇటీవల విడుదలైన టీజర్ విశేషంగా ఆకట్టుకొని, ఆ అంచనాలను రెట్టింపు చేసింది. 'మ్యాడ్ స్క్వేర్' బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించడం ఖాయమనే అభిప్రాయం అందరిలో నెలకొంది.

'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మార్చి 29 శనివారం నాడు విడుదల కావాల్సి ఉండగా, డిస్ట్రిబ్యూటర్ల కోరిక మేరకు ఒక రోజు ముందుగా మార్చి 28 శుక్రవారం నాడు విడుదల చేయాలని నిర్మాతలు నిర్ణయించారు. తాజా నిర్ణయంతో 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మొదటి వారాంతంలో భారీ వసూళ్ళను రాబడు తుందని అనడంలో సందేహం లేదు. 'మ్యాడ్ స్క్వేర్' సినిమాని ఒకరోజు ముందుగా విడుదల చేస్తుండటంపై నిర్మాత సూర్యదేవర నాగవంశీ స్పందిస్తూ, "మా పంపిణీదారుల అభ్యర్థన మరియు మద్దతుతో 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం ఒక రోజు ముందుగా మార్చి 28వ తేదీన వస్తుంది. చివరి నిమిషంలో విడుదల తేదీ మార్చాలనే ఉద్దేశం ఎప్పుడూ లేదు. మార్చి 29న అమావాస్య కావడంతో, మా పంపిణీదారులు విడుదలను ముందుకు తీసుకెళ్లడం ఉత్తమమని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం పట్ల మేము కూడా సంతోషంగా ఉన్నాము. 'మ్యాడ్ స్క్వేర్'తో పాటు మార్చి 28న విడుదల కానున్న 'రాబిన్‌హుడ్' చితం కూడా ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ వేసవికి నవ్వుల పండుగ రాబోతుంది." అన్నారు.సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. 'మ్యాడ్ స్క్వేర్' కూడా 'టిల్లు స్క్వేర్' బాటలో పయనించి, మరో



ఘన విజయాన్ని అందించడానికి సిద్ధమవుతోంది. పైగా 'లక్కీ భాస్కర్', 'డాకు మహారాజ్' వంటి ఘన విజయాల తర్వాత వస్తున్న సినిమా కావడంతో 'మ్యాడ్ స్క్వేర్'తో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ ను సాధిస్తామనే నమ్మకంతో సితార ఉంది.శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. మొదటి భాగంలో తమ అల్లరితో నవ్వులు పూయించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ మరియు విష్ణు ఓఐ (లడ్డు).. 'మ్యాడ్ స్క్వేర్'లో అంతకుమించిన అల్లరి చేయబోతున్నారు. రెబా జాన్ ప్రత్యేక గీతంలో సందడి చేయనున్నారు. కె.వి. అనుదీప్, ప్రియాంక జవాల్కర్ తదితరులు కీలక పాత్రలలో అలరించనున్నారు.'మ్యాడ్ స్క్వేర్' చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ప్రముఖ ఛాయాగ్రాహకుడు శామ్‌దత్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. భారీ అంచనాల నడుమ 2025, మార్చి 28న థియేటర్లలో అడుగుపెట్టనున్న 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం, ఆ అంచనాలకు తగ్గట్టుగానే భారీ ఓపెనింగ్స్ ను రాబడుతుంది అనడంలో సందేహం లేదు. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని విశేషాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

చిత్రం: మ్యాడ్ స్క్వేర్
విడుదల తేదీ: మార్చి 29, 2025
బ్యానర్: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ & ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకరా స్టూడియోస్

తారాగణం: సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్, విష్ణు ఓఐ
దర్శకత్వం: కళ్యాణ్ శంకర్
సమర్పణ: సూర్యదేవర నాగ వంశీ
నిర్మాతలు: హారిక సూర్యదేవర, సాయి సౌజన్య
సంగీతం: భీమ్స్ సిసిరోలియో
ఛాయాగ్రహణం: శామ్‌దత్ ISC
కూర్పు: నవీన్ నూలి
ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల
అదనపు స్క్రీన్ ప్లే: ప్రణయ్ రావు తక్కళ్లపల్లి
కళ: పెనుమర్తి ప్రసాద్ M.F.A
ఫైట్ మాస్టర్: కరుణాకర్
పీఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్

## క్రేజీ పిక్స్‌తో మతిపోగొడుతున్న సీరత్‌కపూర్

రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది.. కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. శర్వానంద్ హీరోగా నటించిన రన్ రాజా రాజా రన్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది క్రేజీ బ్యూటీ సీరత్ కపూర్. ఆ తర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది. రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది.. కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. అయితే ఈ సినిమాలన్ని బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ కాగా.. ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత మరో సినిమాలో కనిపించలేదు. ఆమె చివరిసారిగా మా వింత గాధ వినుమా సినిమాలో నటించింది. ఇక ఇటీవల హిందీలో మారిచ్ అనే క్రైం థ్రిల్లర్ లో నటించింది. సీరత్ కపూర్ కేవలం నటి మాత్రమే కాదు.. మంచి డాన్సర్ కూడా బాలీవుడ్ ఇండస్ట్రీలో కొరియోగ్రాఫర్ గా చేసిన సీరత్ కపూర్.. ఆ తర్వాత నటనపై ఆసక్తితో హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఇదిలా ఉంటే.. తాజాగా ఆమె షేర్ చేసిన లేటేస్ట్ గ్లామర్ ఫోటోస్ వైరలవుతున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.



## ఏప్రిల్ 4వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్న 'హోం టౌన్' వెబ్ సిరీస్

ఆహా సబ్ స్కైబర్స్ కోసం వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హోం టౌన్. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సైరమ్, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి హోం టౌన్ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. హోం టౌన్ వెబ్ సిరీస్ లో ప్రసాద్ పాత్రలో రాజీవ్ కనకాల తన పర్ ఫార్మెన్స్ తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనున్నారు. ఈ వెబ్ సిరీస్ ను నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఈ సిరీస్ కు సినిమాటోగ్రాఫర్ గా దేవ్ దీప్ గాంధీ కుందు పనిచేయగా..సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందించారు. హోం టౌన్ వెబ్ సిరీస్ కథా కథనాలను ప్రతి ప్రేక్షకుడు రిలేట్ చేసుకునేలా ఉంటాయి.



## వరుస ఛాన్స్‌లతో కావ్యథాపర్ బిజీ

**టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకుంది. టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్‌లు అందుకుంది.**

కావ్య హీరోయిన్ గా తొలి సినిమా ఈ మాయ పేరేమిటో. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఏక్ మినీ కథ అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమా డైరెక్ట్‌గా ఓటీటీలో రిలీజ్ అయ్యి మంచి టాక్ సొంతం చేసుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేసింది. బిచ్చగాడు 2, ఈగల్, ఊరు పేరు భైరవకోన, డబుల్ ఇస్మార్ట్, విశ్వం సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. ఇక ఈ అమ్మడు తన గ్లామర్ తో కుర్రకారును కట్టిపడేస్తుంది. సినిమాల రిజల్ట్ ఎలా ఉన్నా కూడా ఈ భామ తన అందచందాలతో మెప్పించింది. క ఇప్పుడు ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. సోషల్ మీడియాలోనూ సెగలు పుట్టించేలా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది కావ్య. తాజాగా ఈ చిన్నది షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756